తరంగాలు

రిపోర్టర్లు కావలెను

అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.

సంప్రదించండి...

94949 23460



ఎడిటర్ : [illegible]

RNI . TELTEL / 2022 / 83463

జాతీయ దిన పత్రిక

# తరంగాలు

Tharangalu Daily News Paper

ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్

బుధవారం

08 అక్టోబర్ 2025

సంపుటి : 2

సంచిక : 345

పేజీలు : 8

వెల : రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa

Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna


## సెల్‌ఫోన్ డ్రైవింగ్‌పై కఠిన చర్యలు

– వాహనదారులకు హైదరాబాద్ సీపీ సజ్జనార్ హెచ్చరిక

– ఇకపై సిటీ ట్రాఫిక్ పోలీసుల స్పెషల్ డ్రైవ్



హైదరాబాద్ (తరంగాలు)
చేతిలో సెల్‌ఫోన్, చెవిలో ఇయర్‌ఫోన్ పెట్టుకొని పాటలు వింటూ డ్రైవింగ్ చేస్తే ఇకపై కఠిన చర్యలు తీసుకుంటామని సిటీ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ వాహనదారులను హెచ్చరించారు. కొంతమంది ఆటో, క్యాబ్, మినీ లారీల డ్రైవర్ల తీరు మరీదారుణం. గూగుల్ మ్యాప్‌లు వీడియోలు చూస్తూ రోడ్డుపై డ్రైవింగ్ చేస్తున్నారు. పక్కన

మిగతా 2లో

## పిసి ఘోష్ కమిషన్‌పై విచారణ

12వతేదీకి వాయిదా వేసిన హైకోర్టు



2లో

# బిసి రిజర్వేషన్లపై నేడు హైకోర్టులో విచారణ

మంత్రులు అధికారులతో సిఎం రేవంత్ సమీక్ష- అభిషేక్ సింఘ్వీతో తాజాగా చర్చ



- హైకోర్టులో బలమైన వాదన వినిపిద్దాం
- బీసీ రిజర్వేషన్లకు చేయాల్సిందంతా చేశాం
- జీవో 9 నిలబడుతుందనే నమ్ముతున్నా
- ప్రభుత్వం తరపున అభిషేక్ సింఘ్వీ వాదిస్తారు
- విచారణను బీసీ మంత్రులు పర్యవేక్షించాలి
- ఇంప్లీడ్ అయినవారు అందుబాటులో ఉండాలి
- మంత్రులతో సమావేశంలో సీఎం రేవంత్‌రెడ్డి
- హైకోర్టు తీర్పు తర్వాత మరోసారి భేటీకి నిర్ణయం
- ధాన్యం కొనుగోలుపై మంత్రులతో సీఎం చర్చ
- పొన్నం, అడ్లూరి వివాదంపై రేవంత్ ఆరా

హైదరాబాద్, (తరంగాలు)
బీసీ రిజర్వేషన్ల అంశాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. సామాజిక న్యాయం దిశగా చారిత్రాత్మక నిర్ణయంగా భావిస్తున్న ఈ వ్యవహారంలో ఏ మాత్రం నిర్లక్ష్యం జరగకుండా ఉండేందుకు సీఎం రేవంత్ రెడ్డి వ్యక్తిగతంగా పర్యవేక్షి స్తున్నారు. బుధవారం హైకోర్టులో కేసు విచారణకు రానున్న సందర్భంగా మంత్రులు, న్యాయనిపుణలుతో చర్చించారు. ఈ క్రమంలో మంగళవారం సాయంత్రం హైదరాబాద్‌లోని సీఎం క్యాంప్ కార్యాలయంలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి తదితరులు పాల్గొన్నారు. బీసీ రిజర్వేషన్ల అంశం సామాజిక సమతుల్యతకు సంబంధించిన కీలకమైన అంశమని ప్రభుత్వం భావిస్తోంది. కేసు పురోగతిని గంట గంటకు పర్యవేక్షిస్తూ, న్యాయపరంగా ఏ మార్పులు వచ్చినా తక్షణమే వ్యూహాన్ని సవరించుకునేలా ప్రత్యేక టీమ్‌ను సీఎం రేవంత్ ఏర్పాటు చేశారు. న్యాయ పోరాటంతో పాటు రాజకీయ, సామాజిక వర్గాల మద్దతు కూడగట్టే ప్రయత్నాలు కూడా సమాంతరంగా కొనసాగుతున్నాయి. సుప్రీంకోర్టు నుంచి హైకోర్టు దాకా ప్రతి దశలోనూ బీసీల

మిగతా 2లో

## సీజేఐపై దాడి.. దారుణమైన సంకేతం

- దేశంలో అసహనం అత్యున్నత స్థాయికి
- చేరుకున్నదనేందుకు నిదర్శనం: కేటీఆర్
- దాడిచేసిన నిందితుడిని కఠినంగా శిక్షించాలి
- బీఆర్ఎస్ మాజీ ఎంపీ బీ వినోద్‌కుమార్
- సీజేఐపై దాడిని ఖండించిన న్యాయవాదులు
- ఇది న్యాయవ్యవస్థపై జరిగిన దాడి



హైదరాబాద్, (తరంగాలు)
సుప్రీంకోర్టులో ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) జస్టిస్ గవాయ్‌పై దాడి.. న్యాయవ్యవస్థపై జరిగిన దాడి అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అభిప్రాయపడ్డారు. 'దేశంలో అసహనం అత్యున్నత స్థాయికి చేరుకున్నది. దీనికి నిన్న సుప్రీంకోర్టులో చీఫ్ జస్టిస్ గవాయ్‌పై దాడి జరగడం ఒక దారుణమైన సంకేతం. ప్రధాన న్యాయమూర్తిపై జరిగిన దాడి యత్నాన్ని తీవ్రంగా, నిర్ద్వంద్వంగా ఖండిస్తున్నా. న్యాయవ్యవస్థ గౌరవంపై జరిగిన ఈ సిగ్గుచేటైన దాడి కేవలం ఒక వ్యక్తిపై దాడి కాదు... వ్యవస్థపైనే జరిగిన దాడి.

మిగతా 2లో

## తెలంగాణలో 80 శాతం పత్తి కొనుగోళ్లు

- సిసిఐ ద్వారానే నేరుగా కొంటాం
- 122 కొనుగోలు సెంటర్ల ఏర్పాటు
- కేంద్ర జౌళి శాఖ మంత్రి గిరిరాజ్ సింగ్




న్యూఢిల్లీ, (తరంగాలు)
తెలంగాణలో 80 శాతం పత్తిని కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ద్వారా కేంద్ర ప్రభుత్వం కొనుగోలు చేస్తోందని కేంద్ర జౌళి శాఖ మంత్రి గిరిరాజ్ సింగ్ స్పష్టం చేశారు. తెలంగాణలో 20 లక్షల మంది పత్తి రైతులు ,18 లక్షల హెక్టార్లలో పత్తి పంట పండిస్తున్నారని వివరించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పత్తి రైతులకు సహకారం ఎందుకు

మిగతా 2లో

## కాళేశ్వరం బరాజ్‌లను పునరుద్ధరిస్తాం

- మేడిగడ్డ, అన్నారం, సుందిళ్లకు ప్రభుత్వం ప్రాధాన్యం
- ఎన్‌డీఎస్‌ఏ నివేదిక ప్రకారమే పునరుద్ధరణ పనులు
- ఐఐటీ బృందం పర్యవేక్షణ.. ఏడాదిలో పనులు పూర్తి
- సమీక్షా సమావేశంలో మంత్రి ఉత్తమ్‌కుమార్ స్పష్టీకరణ

వివరాలు 2లో



## పత్తి రైతులకు అండగా ఉంటాం

- సిసిఐకి మాత్రమే పంటలను అమ్ముకోవాలి కేంద్రమంత్రి
- గిరిరాజ్‌తో కిషన్ రెడ్డి చర్చలు



2లో



## జగన్ అసమర్థత వల్లే వైద్య కళాశాలలకు దుస్థితి

- వైసిపి పాలనా పాపాలు శాపాలుగా మారాయి
- జగన్ బాధ్యతాయుత విపక్షనేతగా వ్యవహరించాలి
- వైద్యారోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ ఘాటు విమర్శలు

విశాఖపట్నం, (తరంగాలు)
గత ప్రభుత్వం అసమర్థ పాలన వలన మెడికల్ కళాశాలలకు ఈ దుస్థితి వచ్చిందని ఎపి వైద్యారోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ వ్యాఖ్యలు చేశారు. కేంద్ర ప్రభుత్వం పార్వతీపురం జిల్లాకు మెడికల్ కళాశాలను మంజూరు చేస్తే గత ఐదేళ్లలో కనీసం భూసేకరణ కూడా చేయలేదని అన్నారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. గత వైసీపీ ప్రభుత్వం పాపాలు తమకు శాపాలుగా మారాయని వ్యాఖ్యలు చేశారు. హాస్పిటల్ నిర్మాణానికి

- మిగతా 2లో పేజీలో

# సెల్‌ఫోన్ డ్రైవింగ్‌పైకఠిన చర్యలు

(మొదటి పేజి (తరువాయి)

వచ్చే వాహనదారులను పట్టించుకోకుండా ఒక చేతిలో సెల్‌ఫోన్, మరొక చేతిలో స్టీరింగ్ పట్టుకొని కార్లు, బైక్‌లు నడుపుతున్నారు.
బైక్ రైడర్లు, స్విగ్గీ, జొమాటో, ఈ కామర్స్ డెలివరీ బాయ్స్ డ్రైవింగ్ గురించి ప్రత్యేకంగా చెప్పనవసరంలేదు. సెల్‌ఫోన్ మాట్లాడకుండా, గూగుల్ మ్యాప్‌ను చూడకుండా డ్రైవింగ్ చేసే పరిస్థితిలేదంటే అతిశయోక్తికాదు. సెల్‌ఫోనే లోకంగా వాహనాలు నడుపుతున్న కొందరు వాహనదారులు రోడ్డుపై ఉన్న గుంతలను ముందు వెళ్తున్న వాహనాలు పట్టించుకోవడంలేదు. దాంతో రోడ్డు ప్రమాదాల బారిన పడి ప్రాణాలు కోల్పోతున్నారు. ఈ క్రమంలో సెల్‌ఫోన్ డ్రైవింగ్‌పై సీపీ సజ్జనార్ సీరియస్ అయ్యారు. స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని సిబ్బందిని ఆదేశించారు. సో.. సెల్‌ఫోన్ డ్రైవింగ్ చేసే వాహనదారులూ తస్మాత్ జాగ్రత్త.

# జగన్ అసమర్థత వల్లే వైద్య కళాశాలలకు దుస్థితి



టెండర్లు కూడా పిలవలేదని మండిపడ్డారు. గత ఐదేళ్లలో మెడికల్ కళాశాలల నిర్మాణం కోసం పట్టించుకోలేని వైసీపీ నాయకులు ఇప్పుడు విమర్శలు చేస్తున్నారన్నారు. పాడేరులో మెడికల్ కళాశాలను వైసీపీ ప్రభుత్వం పూర్తిగా చేయక పోతే కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత పూర్తి చేశామని చెప్పారు. జగన్ ఆత్మ పరిశీలన చేసుకొని బాధ్యతాయుతమైన ప్రతిపక్ష నాయకునిలా వ్యవహరించాలి. జగన్‌కు అసెంబ్లీకి రమ్మని సవాల్ విసిరినా రాలేదు' అంటూ మంత్రి సత్యకుమార్ వ్యాఖ్యలు చేశారు. వైసీపీ ప్రభుత్వం పూర్తిగా గిరిజన ప్రాంతాలను విస్మరించిందని.. గిరిజన విశ్వవిద్యాలయం రాకుండా అడ్డుకున్నాని విమర్శించారు. పీపీపీకి ప్రైవేటైజేషన్‌కు తేడా తెలియకుండా వైసీపీ నాయకులు మాట్లాడుతున్నారని మంత్రి దుయ్యబట్టారు. గత వైసీపీ ప్రభుత్వం హయాంలో వైద్య కళాశాలలో నిర్మించి ఉంటే ఇప్పుడు ఈ సమస్య ఉండేది కాదన్నారు. వైద్య విద్యను రాష్ట్రంలో పేద విద్యార్థులకు అందించాలనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం ముందుకు వెళుతోందని స్పష్టం చేశారు. గతంలో తాము చేయలేని పనిని కూటమి ప్రభుత్వం చేసి చూపిస్తుందని వైసీపీ నాయకులు ఓర్వలేక పోతున్నారుని వ్యాఖ్యలు చేశారు.వైసీపీ ప్రభుత్వం రాష్ట్రాన్ని అనారోగ్య ఆంధ్రప్రదేశ్‌గా మార్చితే.. తాము ఆరోగ్య ఆంధ్రప్రదేశ్‌గా నిర్మాణం చేస్తున్నామని వెల్లడించారు. పాఠశాలలలో కనీసం నిర్వహణ పనులు గత ప్రభుత్వం చేయలేదన్నారు. జగన్మోహన్ రెడ్డి నర్సీపట్నం మెడికల్ కళాశాలల పరిశీలనకు వస్తే అదే సమయంలో నేను వస్తాను.

# ప్రైవేట్ వ్యక్తులకు అప్పనంగా మెడికల్ కాలేజీలు

(మొదటి పేజి (తరువాయి)

రెండు గ్రామాలను సందర్శిస్తాడని, అలాగే నియోజ కవర్గాల్లో రౌండ్ టేబుల్స్ ద్వారా చైతన్యపరిచే కార్యక్రమాలు ఉంటాయని వైఎస్ జగన్ చెప్పుకొచ్చారు. తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో పార్టీ నేతలతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా కీలక విషయాలపై మాట్లాడారు. 'అక్టోబరు 28న నియోజకవర్గ కేంద్రాల్లో ర్యాలీలు ఉంటాయి. నియోజకవర్గ స్థాయిలో ఉన్న అధికారికి డిమాండ్ పత్రాలను సమర్పించాలి. జిల్లా కేంద్రాల్లో నవంబర్ 12న ర్యాలీలు జరుగుతాయి. ఒక జిల్లాలో నేను కూడా పాల్గొంటాను

. నవంబర్ 23న నియోజకవర్గ కేంద్రాల నుంచి సేకరించిన సంతకాలు జిల్లా కేంద్రానికి చేరుకుంటాయి. నవంబర్ 24న సేకరించిన సంతకాలతో కూడిన వాహనాలను జిల్లా కేంద్రంలో జెండా ఊపి విజయవాడకు తరలిస్తారు. సేకరించిన ఈ సంతకాలు గవర్నర్ గారికి అప్పగించే కార్యక్రమం తదుపరి జరుగుతుంది' అని వైఎస్ జగన్ తెలిపారు. 'ప్రభుత్వ స్కూళ్లలో ఐదు లక్షల మంది విద్యార్థులు తగ్గిపోయారు. మన హయాంలో నో వేకెన్సీ బోర్డులు చూశాం. ఎరువుల కోసం రైతులు ం ÷– డడెక్కడం ఇప్పుడు చూస్తున్నాం. మన హయాంలో ఐదేళ్లలో ఎప్పుడూ అలాంటివి లేవు. ఎరువుల పంపిణీలో కూడా స్కాం చేశారు. దళారీలతో చేతులు కలిపారు. ప్రజారోగ్య వ్యవస్థను పూర్తిగా దెబ్బతీశారు. పేదలను ఇంకా అన్యాయం చేస్తున్నారు. వారిని మరింత పేదరి కంలోని నెడుతున్నారు' అని మాజీ సీఎం మండిపడ్డారు.

# బిసి రిజర్వేషన్లపై నేడు హైకోర్టులో విచారణ

(మొదటి పేజి (తరువాయి)

హక్కుల పరిరక్షణ కోసం ప్రభుత్వం తన పూర్తి శక్తిని వినియోగిస్తోంది. సుప్రీంకోర్టులో జరిగిన విచారణ సందర్భంగా తెలంగాణ తరఫున ప్రముఖ న్యాయ నిపుణులు అభిషేక్ సింఘ్వి, సిద్దార్థ దవే లు హాజరై వాదనలు వినిపించారు. ఈ విచారణకు ముందే సీఎం రేవంత్ రెడ్డి స్పష్టమైన దిశానిర్దేశాలు ఇవ్వడంతో, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి లతో కూడిన బృందం ఢిల్లీ వెళ్లి న్యాయ నిపుణులతో విస్తృతంగా చర్చించింది. కేసు ప్రాధాన్యత దృష్ట్యా భట్టి విక్రమార్క, మంత్రుల బృందం స్వయంగా సుప్రీంకోర్టు విచారణను ప్రత్యక్షంగా పర్యవేక్షించింది. ఈ క్రమంలో మంగళవారం సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా సీనియర్ అడ్వకేట్ అభిషేక్ సింఘ్వి తో ఫోన్ లో మాట్లాడారు. బుధవారం హైకోర్టులో జరగనున్న బీసీ రిజర్వేషన్ల కేసు విచారణకు స్వయంగా హాజరై వాదనలు వినిపించాలని ఆయన కోరారు. ఈ విషయమై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు ఢిల్లీలో సింఘ్విని కలసి ఇదే విషయమై విజ్ఞప్తి చేశారు. బీసీ రిజర్వేషన్ల అంశం రాష్ట్ర ప్రభుత్వానికి అత్యంత సున్నితమైనదని, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా న్యాయ స్థానంలో బలమైన వాదనలు వినిపించాలని వారు కోరారు. హైకోర్టులో జరగనున్న విచారణకు ముందు, కేసు పురోగతిపై సమగ్ర సమీక్ష జరపాలని సీఎం నిర్ణయించారు.

# సీజేఐపై దాడి.. దారుణమైన సంకేతం

విశ్వాసం, మతం వంటి సున్నితమైన అంశాలపై ఎలాంటి విభేధాలు ఉన్నా హింసను సమర్థించొద్దు. ఇలాంటి దాడులు ప్రజాస్వామ్యం మూలాలకే ముప్పు కలిగిస్తుంది' అని మంగళవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

న్యాయవాదుల ఖండన

సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్‌పై ఓ న్యాయవాది దాడి యత్నాన్ని తెలంగాణ రాష్ట్ర బార్‌కౌన్సిల్, హైకోర్టు న్యాయవాదుల సంఘం, బీజేపీ లీగల్‌సెల్ తీవ్రంగా ఖండించాయి. హైకోర్టు ఆవరణలోని బార్‌కౌన్సిల్ గేటు వద్ద మంగళవారం న్యాయవాదులు నిరసన తెలిపారు. సుప్రీంకోర్టు సీజేపై దాడి చేసిన న్యాయవాది మీద చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సీజేఐపై దాడి రాజ్యాంగంపై జరిగిన దాడిగా టీపీసీసీ లీగల్‌సెల్ చైర్మన్ పొన్నం అశోక్‌గౌడ్ పేర్కొన్నారు. దాడిని బార్‌కౌన్సిల్ చైర్మన్ నర్సింహారెడ్డి ఒక ప్రకటనలో ఖండించారు.

రెచ్చగొట్టే ప్రసంగాల వల్లే : వినోద్

'రాజకీయ పార్టీలు, కొన్ని సంఘాల నేతల రెచ్చగొట్టే ప్రసంగాలే దాడులకు, దౌర్జన్యాలకు ప్రేరణగా నిలుస్తున్నాయి. తాజాగా సీజేఐపై దాడికి కూడా ఇలాంటివే కారణాలు' అని బీఆర్ఎస్ మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్‌కుమార్ ఒక ప్రకటనలో అభిప్రాయపడ్డారు. కొందరు నేతలు విద్వేషపూరిత భావాలను వ్యక్తపరుస్తూ ప్రజలను రెచ్చగొడుతున్నారని, అందుకే ఇలాంటి దాడులు చేయాలన్న ఆలోచనలు వారి అనుచరులకు వస్తున్నాయని వివరించారు. ఇకనైనా ప్రధాన



రాజకీయ పక్షాలు తమ తీరును మార్చుకోవాలని, రాజ్యాంగ పరిరక్షణకు కట్టుబడి ఉండాలని, నాయకులు సంయమనంతో వ్యవహరించాలని హితవు పలికారు. అమాయక ప్రజలను రెచ్చగొట్టేలా ప్రసంగాలు చేయొద్దని కోరారు. ఇలాంటి ఘ టనలు పునరావృతం కాకుండా ఉండాలంటే బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టు సీజేఐ బీఆర్ గవాయ్‌పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్టు ఆయన తెలిపారు.

# తెలంగాణలో 80 శాతం పత్తి కొనుగోళ్లు

(మొదటి పేజి (తరువాయి)

అందించడం లేదని ప్రశ్నించారు. పత్తి రైతుల కోసం కేంద్ర ప్రభుత్వం ఒక అప్లికేషన్ ప్రారంభించిదని... రైతులు అందులో రిజిస్టర్ చేసుకోవాలని సూచించారు. మంగళవారం కేంద్ర జౌళి శాఖ మంత్రి గిరిరాజ్ సింగ్‌తో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ఢిల్లీలో సమావేశం అయ్యారు. అనంతరం మీడియాతో గిరిరాజ్ సింగ్ మాట్లాడారు. గతంలో పత్తిని ఎంత సేకరించామో.. ఈ ఏడాది కూడా అలానే పత్తిని సేకరిస్తామని స్పష్టం చేశారు. తెలంగాణలో పత్తి కొనుగోళ్ల కోసం గతేడాది 110 సెంటర్లు ఉన్నాయని.. ఇప్పుడు122 సెంటర్లు ఏర్పాటు చేయాలని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తనను కోరారని చెప్పుకొచ్చారు. గతంలో ఉపాధి హామీ పథకం నిధులు దుర్వినియోగం అయ్యాయని.. ఇప్పుడు కూడా దుర్వినియోగం అవుతున్నాయని కేంద్ర జౌళి శాఖ మంత్రి గిరిరాజ్ సింగ్ ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వాన్ని విమర్శించడమే కాదని.. రాష్ట్ర రైతాంగానికి మద్దతుగా తెలంగాణ ప్రభుత్వం నిలవాలని సూచించారు. తెలంగాణ ప్రభుత్వం తమ బాధ్యత నుంచి ఎందుకు తప్పుకుంటుందని ప్రశ్నించారు. తెలంగాణ నుంచి ఎంత పత్తి ఉత్పత్తి అయితే అంత కొనుగోలు చేయడానికి కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. రైతులకు స్మార్ట్ ఫోన్స్ లేకుండానే నిధులు వెళ్తున్నాయా అని ప్రశ్నించారు గిరిరాజ్ సింగ్. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 2013 నుంచి 2014 వరకు రూ.12, 500 కోట్ల పత్తి కొనుగోళ్లు చేస్తే.. ప్రస్తుతం రూ.73,000 కోట్ల పత్తి కొనుగోళ్లు జరిగాయని వెల్లడించారు. రూ. 65 వేల కోట్ల పత్తి కొనుగోళ్లు కేవలం తెలంగాణ నుంచే జరిగాయని వెల్లడించారు. ప్రధానమంత్రిగా నరేంద్రమోదీ బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి అన్నదాతల ఆదాయం రెట్టింపు చేసేందుకు చర్యలు చేపట్టామని ఉద్ఘాటించారు. 2014లో క్వింటా పత్తి ధర రూ.3,700లు ఉంటే.. ఇప్పుడు క్వింటా రూ.7,710ల ధర ఉందని నొక్కిచెప్పారు. మరో గ్రేడ్ రకం గతంలో క్వింటా రూ. 4 వేలు ఉంటే.. ప్రస్తుతం క్వింటా రూ. 8,110లుగా ఉందని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా రైతులకు మద్దతుగా నిలవాలని సూచించారు. పత్తిలో తేమ శాతాన్ని తగ్గించేందుకు తెలంగాణ ప్రభుత్వం పంచాయతీ స్థాయిలో ఓ ప్లాట్ ఫామ్ ఏర్పాటు చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం పత్తి రైతులకు మద్దతుగా నిలవాలని కోరారు. రాష్ట్రప్రభుత్వం క్వాలిటీ సీడ్స్ ఇవ్వాలని గిరిరాజ్ సింగ్ సూచించారు.

# పత్తి రైతులకు అండగా ఉంటాం

న్యూఢిల్లీ,అక్టోబర్ 7పత్తి రైతులకు కేంద్ర ప్రభుత్వం అండగా ఉంటుందని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డి భరోసా కల్పించారు. అన్నదాతలు తక్కువ ధరకు పత్తిని బయట అమ్మవద్దని.. ఆలస్యమైన సీసీఐ పత్తిని కొనుగోలు చేస్తోందని స్పష్టం చేశారు. పత్తి కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాకి పంటని అమ్మాలని సూచించారు. 12 శాతం కంటే తక్కువ తేమ ఉన్న కాటన్ కార్పొరేషన్ కొనుగోలు చేస్తోందని స్పష్టం చేశారు. పంటని అమ్మడానికి 122 పత్తి కొనుగోలు కేంద్రాలు ఉంటాయని.. ఎవరైనా రైతులను మోసం చేస్తే వెంటనే అధికారులకు ఫిర్యాదు చేయాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం తరఫున రైతులకు అండగా ఉంటామని మాటిచ్చారు. పత్తిని చివరి వరకు కేంద్ర ప్రభుత్వం కొనుగోలు చేస్తోందని కిషన్‌రెడ్డి తెలిపారు. మంగళవారం కేంద్ర జౌళి శాఖ మంత్రి గిరిరాజ్ సింగ్‌తో కిషన్‌రెడ్డి ఢిల్లీలో సమావేశం అయ్యారు. తెలంగాణ పత్తి రైతుల సమస్యలపై గిరిరాజ్ సింగ్‌తో కిషన్‌రెడ్డి చర్చించారు. తెలంగాణ పత్తి రైతుల సమస్యలపై గిరిరాజ్ సింగ్‌కి విజ్ఞాపనలు అందజేశారు కిషన్‌రెడ్డి. పత్తిలో తేమ 12 శాతం మించకుండా ఉండాలని సూచించారు. కాటన్ కొనుగోలు విషయంలో తెలంగాణ ప్రభుత్వానికి కేంద్ర ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. 122 సెంటర్లలో పత్తి కొనుగోలు జరుగుతోందని తెలిపారు. తేమశాతం కొలిచే మిషన్లు కొనుగోలు కేంద్రాల్లో ఉంటాయని వెల్లడించారు. రైతులకు అండగా 122 సెంటర్లలోని కమిటీలు ఉండాలని ఆదేశించారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. కేంద్ర జౌళి శాఖ మంత్రి గిరిరాజ్ సింగ్‌ని తాను కలిశానని తెలిపారు. తెలంగాణ పత్తి రైతుల సమస్యలను వివరించానని పేర్కొన్నారు. తెలంగాణలో కేవలం పత్తి కొనుగోలు ద్వారా కేంద్ర ప్రభుత్వం రూ.65 వేల కోట్లు ఖర్చు చేస్తోందని వెల్లడించారు. తెలంగాణలో మౌలిక వసతులు పెంచాలని సూచించారు.

కాటన్ ఉత్పత్తి కేంద్రాలు పెంచాలని దిశానిర్దేశర చేశారు. మహారాష్ట్ర కోలలో హై డెన్సిటీ ఎ÷–లాంటేషన్ చేస్తున్నారని, తెలంగాణలో ఎందుకు చేయడం లేదని కేంద్ర జౌళి శాఖ మంత్రి గిరిరాజ్ సింగ్ తనను అడుగుతున్నారని చెప్పుకొచ్చారు. రైతుల్లో అవగాహన తీసుకురావాలని సూచించారు

. పత్తిలో తేమశాతం తగ్గించేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నం చేయాలని సూచించారు కిషన్‌రెడ్డి.రైతుల్లో రాష్ట్ర ప్రభుత్వం అవగాహన తీసుకురావాలని కోరారు. అందరూ ఒకేసారి పత్తిని జిన్నింగ్ మిల్స్‌కి తీసుకురావడంతో పంట కొనుగోలు చేయడంలో ఇబ్బంది ఏర్పడుతోందని వివరించారు.

# కాళేశ్వరం బరాజ్‌లను పునరుద్ధరిస్తాం

హైదరాబాద్, అక్టోబర్ 7 : కాళేశ్వరం బరాజ్‌లను పునరుద్ధరిస్తామని రాష్ట్ర సాగునీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి స్పష్టంచేశారు. కాళేశ్వరంలో భాగమైన మేడిగడ్డ, సుందిళ్ల, అన్నారం బరాజ్‌లు రాష్ట్ర ప్రభుత్వ ప్రాధాన్య జాబితాలో ఉన్నాయని తెలిపారు. ఎన్‌డీఎస్‌ఏ నివేదిక ప్రకారమే పునరుద్ధరణ పనులు జరుగుతాయని, ప్రభుత్వం ఇప్పటికే జాతీ య సంస్థలు, నిపుణుల సంస్థలను పునరుద్ధరణ పనుల్లో పాల్గొనాల్సిందిగా కోరిందని తెలిపారు. మంగళవారం ఆయన సచివాలయంలో కాళేశ్వరం పునరుద్ధణతోపాటు ఇతర నీటిపారుదల ప్రాజెక్టులపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పునరుద్ధరణ ప్రక్రియ ఎన్‌డీఎస్‌ఏ సిఫారసులకు అనుగుణంగా ఉంటుందని, ఏదైనా వ్యత్యాసం లేదా ఆలస్యం జరిగితే సదరు సంస్థలే బాధ్యత వహించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ప్రాణహిత–చేవెళ్ల ప్రాజెక్టులో తుమ్మడిహట్టి నుంచి ఇంజినీరింగ్ బృందాలు రెండు ప్రత్యామ్నాయ కాలువ మార్గాలను పరిశీలిస్తున్నాయని, ఏ మార్గాన్ని ఎంచుకోవాలనే దానిపై ఈ నెల 22 నాటికి నిర్ణయం తీసుకుంటామని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు.

# ములకలచెరువు కల్తీ మద్యం కేసు

మదనపల్లి,అక్టోబరు7అన్నమయ్య జిల్లా ములకల చెరువులో నకిలీ మద్యం తయారీ ముఠా పోలీసులకు పట్టుబడిన విషయం తెలిసిందే. కల్తీ మద్యం తయారవుతున్నా పసిగట్టలేదని ములకలచెరువు ఎక్సైజ్ సీఐ హిమబిందుపై బదిలీవేటు పడింది. విజయవాడ ఎక్సైజ్ కమిషనర్ ఆఫీస్‌కు అటాచ్ చేస్తూ ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారు. లక్కిరెడ్డిపల్లె ఎక్సైజ్ సీఐ కిశోర్ కుమార్‌కు ములకలచెరువు బాధ్యతలు అప్పగించారు. ములకలచెరువు– మదనపల్లె పాత రోడ్డులోని కనుగొండ ఆర్చి సమీపంలో ఉన్న ఓ పాత డాబాను అవాసంగా మార్చుకుని విజయవాడకు చెందిన జనార్దన్‌రావు, ఆయన అనుచరుడు రాజు నకిలీ మద్యం విశాఖపట్నంలకు చెందిన పలువురితో తయారు చేయించి బెల్ట్‌షాపులకు సరఫరా చేశారు.

తరంగాలు
బుధవారం 08-10-2025

## కేసముద్రం మండల కేంద్రంలో రెండోవ, ఆధార్ అప్డేట్ కేంద్రన్ని ఏర్పాటు చేయాలి...

**జల్లే జయరాజు సిపిఎం పార్టీ టౌన్ శాఖ కార్యదర్శి.**





కేసముద్రం, మహబూబాబాద్, ప్రతినిధి, అక్టోబర్.07, తరంగాలు:

మంగళవారం రోజున కేసముద్రం మండల మున్సిపాలిటీ పరిధిలోని ఉపతపాల కార్యాలయంలోని ఆధార్ అప్డేట్ కేంద్రాన్ని సందర్శించిన అనంతరం సిపిఎం పార్టీ టౌన్ శాఖ కార్యదర్శ. జల్లే జయరాజు మాట్లాడుతూ గతంలో కేసముద్రం మండల కేంద్రంలో మండల ప్రజల సౌకర్యార్థం, మూడు ఆధార్ అప్డేట్ కేంద్రాలు ఏర్పాటు చేయడమైనది. కానీ గత కొన్ని నెలలుగా బిస్ ఎన్ ఎల్, ఆఫీస్ నందు ఆధార్ అప్డేట్ కేంద్రం మూసివేయడమైనది. అప్పటినుండి మండలంలో రెండు ఆధార్ అప్డేట్ కేంద్రాలు నిర్వహించబడుతున్నాయి ఇప్పుడు మండల కేంద్రంలోని తాసిల్దార్ ఆఫీస్ నందు ఆధార్ అప్డేట్ కేంద్రాన్ని కూడా మూసివేయడంతో స్టేషన్ లోని ఉపతాపాల కార్యాలయం నందు ఒక్కటే ఉండడం వలన మండల కేంద్రంలోని వివిధ గ్రామాల ప్రజలు ఉదయ0 7 గంటలకే బారులు తీరుతున్నారు. ఆధార్ అప్డేట్ కోసం నిలువ నీడ లేకుండా ఎర్రటి ఎండలోనే ప్రజలు మధ్యాహ్నం ఒంటిగంట వరకు నిలబడుతు ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉప తపాల కార్యాలయంలో ఉన్న ఆధార్ అప్డేట్ కేంద్రం ప్రతిరోజు ఉదయం 9:30 నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకే నిర్వహించబడుతుంది. ఆధార్ అప్డేట్ కోసం వచ్చిన వారందరికీ ఒంటి గంట వరకు కొంతమందికి మాత్రమే ఆధార్ అప్డేట్ అవుతుంది ఒంటి గంట తర్వాత ఆధార్ అప్డేట్ సెంటర్ బంద్ చేయడం వలన చాలామంది ఆధార్ అప్డేట్ కాకుండా తిరిగి వెళ్ళిపోతున్నారు. కాబట్టి మండల ప్రజల సౌకర్యార్థం, మరొక ఆధార్ అప్డేట్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని అధికారులను, రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడమైనది. కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు సోమరపు ఎల్లయ్య ,వివిధ గ్రామాల ప్రజలు వీరన్న, ప్రేమ్ కుమార్ ,గుంల ,లాకావత్ వీరన్న ,నునావత్ వెంకన్న, ప్రభాకర్ ,భానోత్ శంకర్, మహేశ్వరి ,నందిని, పావని, నవ్య, అశ్విని, వాలియా, రమ్య, రమేష్, తదితరులు ఉన్నారు.

## ఇంటికన్నెలో వింత

### 8 కాళ్ల గొర్రెపిల్ల జననం!



కేసముద్రం,మహబూబాబాద్, ప్రతినిధి,అక్టోబర్. 07, తరంగాలు :కేసముద్రం మండలంలోని ఇంటికన్నె గ్రామంలో అరుదైన వింత సంఘటన చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన గొర్రెల కాపరి చెలగొల్ల కట్టయ్య గొర్లమందలో ఒక గొర్రె ఇటీవల ఎనిమిది కాళ్ల గొర్రెపిల్లకు జన్మనిచ్చింది.సాధారణంగా నాలుగు కాళ్లతో పుట్టే జీవికి అదనంగా నాలుగు కాళ్లు ఉండటం చూసి స్థానికులు ఆశ్చర్యపోయారు. ఈ వింత గొర్రెపిల్ల పుట్టుక గురించి తెలియగానే, గ్రామస్తులు, చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలు పెద్ద సంఖ్యలో కట్టయ్య ఇంటి వద్దకు చేరుకుని దానిని ఆసక్తిగా తిలకించారు. కొందరు దీనిని విచిత్రంగా భావించగా, మరికొందరు అదృష్టంగా భావిస్తున్నారు.పశువైద్య నిపుణుల అభిప్రాయం ప్రకారం, ఇలాంటి అరుదైన జననాలను జన్యుపరమైన లోపాలు (పాలిమెలియా) లేదా గర్భధారణ సమయంలో సంభవించే అసాధారణ పరిస్థితులుగా పరిగణిస్తారు. ఏదేమైనా, ఎనిమిది కాళ్ల గొర్రెపిల్ల జననం మాత్రం ఇంటికన్నె గ్రామంలో ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది.

## జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ అడ్వాన్స్ టెక్నాలజీ కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్



మహబూబాబాద్, ప్రతినిధి, అక్టోబర్.07, తరంగాలు:మంగళవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ ను జిల్లా కలెక్టర్ మరియు మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ రెవెన్యు అడిషనల్ కలెక్టర్ అనిల్ కుమార్ తో కలిసి సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఏటీసీలో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులపై వివరాలు అడిగి తెలుసుకున్నారు, పెండింగ్లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. అమలు అవుతున్న వివిధ కోర్సుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఏటీసీలో ఉన్న అధునాతన మిషనరీ గురించి వివరాలను సంబందిత అధికారులను అడిగితెలుసుకున్నారు.ఈ సందర్శనలో కలెక్టర్ వెంట మహబూబాబాద్ తహసిల్దార్ రాజేశ్వర్, ఏటిసి ప్రిన్సిపల్ ఎన్. బాబు ఏటిసి ఇంచార్జ్ ఉప్పలయ్య, రాజేశ్వర్ మరియు కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజల కోసం పోరాడే సిపిఎం ను గెలిపించండి

- **సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి రాజు, సోమయ్య**
- **కూనూరులో సిపిఎం లో చేరిన అనేకమంది మహిళలు యువకులు**
- **పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పి ఆహ్వానించిన సీపీఎం నేతలు**



జఫర్గడ్ ప్రతినిధి, అక్టోబర్ 7,(తరంగాలు): స్థానికంగా ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై నిరంతరం పోరాడే సిపిఎం పార్టీని స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎంపీటీసీలుగా సర్పంచులుగా ప్రజా ప్రతినిధులుగా గెలిపించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి రాజు రాపర్తి సోమయ్యలు కోరారు.మంగళవారం రోజున కూనూరు గ్రామంలో సిపిఎం పార్టీ సమావేశం రాయపురం బిక్షపతి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి రాజు,రాపర్తి సోమయ్య,పార్టీ మండల కార్యదర్శి గుండెబోయిన రాజు లు హాజరై నూతనంగా పార్టీలో చేరిన వారిని అభినందించారు.వారికి కండువాలు కప్పి ఆహ్వానించారు.సమాజంలో సగ భాగమైన మహిళలు రాజకీయంగా చైతన్యం కావాలన్నారు వీర తెలంగాణ సాయుధ పోరాట వీరవనితలు వీరనారి ఐలమ్మ మల్లు స్వరాజ్యము స్ఫూర్తితో సమ సమాజ స్థాపన కోసం పనిచేయాలన్నారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో కూనూరు గ్రామంలో సిపిఎం జెండా ఎగురవేయాలని కోరారు ఈ సమావేశంలో పార్టీ మండల గ్రామ నాయకులు నక్క యాకయ్య, శాగ యాదగిరి, సకినాల కొమురయ్య, ఇల్లందుల రామస్వామి, ఎండి మున్వర్ పాషా,బైకాని రాజు ,బైకాని కుమార్, కనకయ్య ,నాగరాజు, కుమార్ తదితరులు పాల్గొన్నారు.అలాగే

సిపిఎం లో మహిళలు,యువకులు చేరికలు కునూరు గ్రామంలో ఈరోజు సిపిఎం లో మహిళలు యువకులు పెద్ద సంఖ్యలో చేరారు.



సిపిఎం లో చేరిన వారిలో రాయపురం భాగ్య, ఇల్లందుల జ్యోతి, రాయపురం ఎలీషా,రాయపురం రమ్య, సకినాల చంద్రకళ,ఓరుగంటి రమ, సోడెం పద్మ, శాగ లక్ష్మి, అనుమాల విజయ, బైకాని కల్పన, సకినాల రాజకుమార్,సకినాల శివకుమార్ ,రాయపురం వెంకటేష్, అనుమాల ఉప్పలయ్య, కనక లక్ష్మి, పార్టీ ప్రజా ఉద్యమాలకు ఆకర్షితులై పెద్ద సంఖ్యలో పార్టీలో చేరారు. చేరిన వారిని పార్టీ జిల్లా నేతలు అభినందించారు.ఈ చేరికలతో కూనూరులో సిపిఎం పార్టీ మరింత బలపడిందని పేర్కొన్నారు.

# తిరుమలాయపాలెం జడ్పీటీసిగా బోడ జయ గెలుపు నల్లేరు మీద నడకే

**అందరికీ సుపరిచితుడు మాజీ ఎంపీపీ బోడ మంగీలాల్%డ% సతీమణి జయ మంగీలాల్.**

**రాజకీయాల్లో తీవ్ర చర్చగా మారిన కాంగ్రెస్ జడ్పీటిసి అభ్యర్థి ఎంపిక...?**

పాలేరు ఆర్సీ,07అక్టోబర్ (తరంగాలు ) తిరుమలాయపాలెం జడ్పీటిసి కాంగ్రెస్ అభ్యర్థిగా మాజీ ఎంపీపీ బోడా మంగీలాల్ నాయక్, సతీమణి బోడ జయ ను ఎంపికచేస్తే సునాయాసంగా జడ్పీటిసి స్థానం గెలుచుకోవచ్చని తిరుమలాయ పాలెం రాజకీయ నేతల్లో చర్చ జరుగుతుంది. 2014లో ఎన్నికల్లో టిడిపి పార్టీ నుండి జడ్పీటిసి స్థానానికి పోటీ చేసి స్వల్ప ఓట్ల తేడాతో పరాజయం కాగా అనంతరం జరిగిన పరిణామాలు భాగంగా స్వరాష్ట్రం సాధించుకున్న తర్వాత కెసిఆర్ నాయకత్వంలో బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రాక అప్పటి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సూచనల మేరకు ఇప్పటి వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు బిఆర్ఎస్ పార్టీ తీర్థం పుచ్చుకోగా పాలేరు శాసనసభ్యులు రామ్ రెడ్డి వెంకట్ రెడ్డి, అనారోగ్యంతో మృతిచెందగా పాలేరు ఉప ఎన్నికలలో తుమ్మల నాగేశ్వరావు భారీ విజయాన్ని సాధించారు. తుమ్మల నాగేశ్వరావు కు రోడ్లు భవనాల శాఖ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసినప్పటి నుండి పాలేరు నియోజకవర్గంలో తన దైన శైలిలో అభివృద్ధి చేశారు. ముఖ్యంగా భక్త రామదాసు ప్రాజెక్టు తిరుమలయపాలెం మండల ప్రజలకు ఓవరం లాగా నిలిచిపోయింది. తుమ్మల నాగేశ్వరావు సారధ్యంలో గిరిజన నాయకుడు బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులుగా బోడ మంగీలాల్ నాయక్ కొనసాగారు. అనంతరం జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో హైదర్ సాయి పేట ఎంపీటీసీగా గెలుపొంది. మెజార్టీ ఎంపీటీసీ సభ్యులు బోడ మంగీలాల్ నాయకును సమర్థించగా మండల పరిషత్ అధ్యక్షులుగా ఎన్నికయ్యారు. గత ప్రభుత్వంలో ఎంపీపీగా కొనసాగుతూ ఎందరో మన్ననలు పొందారు. మళ్లీ ఇప్పుడు తిరుమలాయపాలెం జడ్పీటిసి స్థానం ఎస్టి మహిళ కావడంతో బోడ మంగీలాల్ సతీమణి జయ మంగీలాల్ పేరు వినిపిస్తుంది. ప్రస్తుతం పాలేరులో ప్రాతినిధ్యం వేస్తున్న శాసనసభ్యులు రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి అత్యంత సన్నిహితుడు చావా శివరామకృష్ణ , రామ సహాయం నరేష్ రెడ్డి, నమ్మినబంటుగా ఉంటున్న బోడ మంగీలాల్ నాయక్ . పాలేరు ఎమ్మెల్యే ఎలక్షన్లో పొంగులేటి గెలుపులో.



కీలక పాత్ర పోషించారు. మంగీలాల్ సతీమణి జయ అయితే తిరుమలాయపాలెం జడ్పీటిసి గెలుపు నల్లేరు మీద నడకే అని స్థానిక ప్రజలు భావిస్తున్నారు. తిరుమలాయపాలెం జడ్పీటీసీ మంత్రి పొంగులేటి అనుచరుడైన బోడ జయ కి ఇవ్వాలని మండల ప్రజల కోరుకుంటున్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల లో సమరానికి సై అంటున్న బిజెపి పార్టీ .

**ఎంపీటీసీ, సర్పంచ్ స్థానాలకు పోటీ బిజెపి.**

**భారతీయ జనతా పార్టీ (బిజెపి) మండల ప్రధాన కార్యదర్శి నల్లగట్టు శ్రీనివాస్.**

పాలేరు ఆర్సీ.అక్టోబర్ 07సెప్టెంబర్ (తరంగాలు ) తిరుమలాయపాలెం మండలంలోని స్థానిక సంస్థల ఎన్నికల లో రాజకీయ వాతావరణం వేడెక్కింది. ఈ క్రమంలో భారతీయ జనతా పార్టీ( బిజెపి) ఈసారి బలంగా బరిలోకి దిగుతుందని బిజెపి మండల పార్టీ ప్రధాన కార్యదర్శి నల్లగట్టు శ్రీనివాస్ తెలిపారు . మండలంలోని 18 ఎంపీటీసీలు 40 గ్రామపంచాయతీల లో అన్ని స్థానాలకు పార్టీ తరపున అభ్యర్థులను పోటీకి సిద్ధమవుతున్నామని బిజెపి మండల ప్రధాన కార్యదర్శి నల్లగట్టు శ్రీనివాస్ తెలిపారు. తిరుమలాయపాలెం మండలంలో ఇప్పటికే స్వపక్షం, విపక్షం పార్టీలు గా కాంగ్రెస్ బి ఆర్ ఎస్ పార్టీలు మిత్రపక్షాలను కలుపుకొని పోటీలో నిలబడతాయని ఊహాగానాలు వస్తున్న ఈ నేపథ్యంలో ఇప్పుడు చాప కింద నీరు లాగా బిజెపి తెరపైకి మేము సైతం ఎన్నికల బరిలో చక్రం తిప్పుతూ ఇప్పుతూ మా క్యాడర్ కూడా బరిలో నిలబెడతామని బలంగా తమ వాదనను వినిపిస్తున్నారు .ఈ సందర్భంగా నల్లగట్టు శ్రీనివాస్ మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలలో బిజెపి పార్టీకి ప్రజాదరణ లభిస్తుందని. మండల వ్యాప్తంగా గ్రామ ప్రజలు మార్పు కోరుకుంటున్నారు. కేంద్రంలో మోడీ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు పారదర్శక పాలన ప్రజల్లో విశ్వాసం పెంచాయి. ఇదే ఉత్సాహంతో మండలంలో ప్రతి గ్రామంలో బిజెపి అభ్యర్థులు నిలబెడతామని తెలిపారు. స్థానిక సమస్యలు అభివృద్ధిలో లోపం .నిధులు దుర్వోగం . అంశాలను ప్రజల ముందుకు తీసుకెళ్తూ గ్రామాల అభివృద్ధి మా లక్ష్యంగా పనిచేస్తామని అన్నారు. ఈ నేపథ్యంలో పార్టీ కార్యకర్తలు గ్రామాల వారిగా మద్దతు బలోపేతం చేస్తూ ఎన్నికల వ్యూహరచనలో నిమగ్నమయ్యారు. తిరుమలాయపాలెం మండలం రాజకీయాల్లో బిజెపి ప్రవేశం చురుకుగా మారడం స్థానికంగా చర్చనీయంగా మారింది .పార్టీ గెలుపే లక్ష్యంగా



ఎంచుకొని ఉన్న కార్యకర్తను కాపాడుకుంటూ కేంద్ర ప్రభుత్వం బిజెపి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల ను ప్రజల్లోకి తీసుకెళ్తూ ప్రజలను పథకాల పట్ల చైతన్యవంతులను చేస్తూ ఈసారి ఎన్నికల బరిలో నిలవాలని భారతీయ జనతా పార్టీ పథకాన్ని పక్కాగా మండలంలో అమలు చేసుకునేందుకు సిద్ధమవుతున్నట్లు నల్లగట్టు శ్రీనివాస్ తెలిపా

జాతీయ దిన పత్రిక
తరంగాలు
Tharangalu Daily News Paper
RNI . TELTEL / 2022 / 83463
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...
బుధవారం 08-10-2025

## జడ్పిటిసి బీఫామ్ కోసం ఓ.బి.సి.మోర్చా రాష్ట్ర అధ్యక్షులు ఆనంద్ గౌడ్ ని కలిసిన వాగులు దాస్ నిరంజన్ గౌడ్.

**కల్వకుర్తి.అక్టోబర్ 7 తరంగాలు ప్రతినిధి**



ఊరుకొండ మండల కేంద్రం జడ్పిటిసి బీఫామ్ కోసం భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు ఆనంద్ గౌడ్ ని నాగర్ కర్నూలు జిల్లా ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు వాగులు దాస్ నిరంజన్ గౌడ్ కలిసి తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి స్థానిక ఎన్నికల్లో భాగంగా జడ్పిటిసి. ఎంపీటీసీ. సర్పంచ్. ఎన్నికలు నిర్వహించాలని గెజిట్ రిలీజ్ చేయడం జరిగిందని అనేక సంవత్సరాలుగా భారతీయ జనతా పార్టీ యొక్క ఉనికిని చాటుతూ నీతి నిజాయితీయే ఆయుధంగాముందుకెళు న్నానని భారతీయ జనతా పార్టీ విధి విధానాలను అనుసరిస్తూ క్రియాశీల సభ్యుడిగా పనిచేయడం జరిగిందని నర్సంపల్లి గ్రామ సర్పంచ్ గా గెలిచి తన సత్తా చాటడం జరిగింది

## భారత ప్రధాన న్యాయమూర్తిపై మతోన్మాది దాడి హేయనీయం



తొర్రూర్ అక్టోబర్ 7 తరంగాలు

నిన్న దేశ సర్వోన్నత న్యాయస్థానమైన సుప్రీం కోర్టులో ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి.ఆర్ గవాయి పై, రాకేష్ కిషోర్ అనే ఒక మతోన్మాద న్యాయవాది నిండు కోర్టులో బూటు విసరడం అత్యంత హేయనీయమైన, దారుణ సంఘటన అని దీనిని యావత్ భారత ప్రజలు ఖండించి రాజ్యాంగ విలువలను రక్షించుకోవాలని పిలుపునిస్తూ తొర్రూర్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులందరూ తమ విధులను బహిష్కరించి, కోర్టు నుండి టీచర్స్ కాలనీ వరకు మళ్ళీ కోర్టు వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించి సదరు సంఘటనను తీవ్రంగా ఖండిస్తూ ముక్తకంఠంతో నినాదాలు చేశారు.భారత ప్రధాన న్యాయమూర్తిపై దాడి - భారత రాజ్యాంగంపై దాడిగా తాము పరిగణిస్తున్నట్లు ఇందుకు కారకుడు ఆ ఒక్క వ్యక్తి మాత్రమే కాదని అతడి వెనకాలా మత ప్రేరేపిత,

## మెడికల్ విద్యార్థిని చదువుకు అండగా నిలిచిన.



అక్టోబర్ 7 తరంగాలు ప్రతినిధి

తెలంగాణ రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ కల్వకుర్తి నియోజకవర్గం మాడుగుల మండలంలోని కలకండ గ్రామానికి చెందిన నాయని కావేరి డాటర్ ఆఫ్ సత్యనారాయణఎం.బీ.బీ.ఎస్. మెడికల్ ఫలితాల్లో సీటును సాధించడం పట్ల బిఆర్ఎస్ పట్టి రాష్ట్రనాయకులు ,ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శ్రీ ఉప్పల వెంకటేష్ హర్షం వ్యక్తం చేసి గ్రామాలలో ఆడపిల్లలు ఉన్నత విద్యలో రాణించడం సంతోషమని కల్వకుర్తి నియోజకవర్గంలో కేసరిని ఆదర్శంగా తీసుకొని ఆడపిల్లలు ఉన్నతఉద్యోగంలో రాణించాలని కోరుతూ తన చదువుకు 15,000వేల ఆర్థిక సహాయాన్ని ఉప్పల వెంకటేష్ అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో దారమోని గణేష్ ,వీరబొమ్మ బుచ్చిబాబు,శేఖర్ ,సాయి తదితరులు పాల్గొన్నారు.

# ఎకరాకు 25 వేల నష్టపరిహారం చెల్లించాలి

నర్సంపేట అక్టోబర్ 07 తరంగాలు : అధిక వర్షాలు మరియు యూరియా కొరతతో నష్టపోయిన పత్తి పంట రైతులకు ప్రతి ఎకరాకు 25 వేల నష్టపరిహారాన్ని ప్రభుత్వం వెంటనే అందించాలని మండల ఎన్నికల పరిశీలకులు నామాల సత్యనారాయణ మరియు మండల ఎన్నికల కన్వీనర్ కోమాండ్ల గోపాల్ రెడ్డి లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మంగళవారం మండలం లోని చిన్న గురిజాల గ్రామంలో అధిక వర్షాలు మరియు యూరియా అందని కారణంగా నష్టపోయిన పత్తి పంటను పార్టీ నాయకులతో కలిసి పరిశీలించారు



అనంతరం వారు మాట్లాడుతూ భారీ వర్షాలు మరియు యూరియా అందక అన్ని రకాల పంటలు విపరీతంగా నష్టపోయారని నష్టపోయిన ప్రతి ఎకరాకు 25వేల నష్టపరిహారం అందించి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ అధికారంలో ఉన్నప్పుడు రైతులకు విపత్కర పరిస్థితుల్లో అన్ని పంటలకు నష్టపరిహారం అందించి ఆదుకున్నారని గుర్తు చేశారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను పట్టించుకోకుండా వ్యవసాయ రంగాన్ని గాలికి వదిలేస్తుందని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో మండల ఎన్నికల కమిటీ సభ్యులు మోటూరి రవి కొడారి రవి బండారి రమేష్ భూక్య వీరన్న గురజాల గ్రామ పార్టీ అధ్యక్షుడు చిన్న పెల్లి నర్సింగం మాజీ ఎంపీటీసీ గడ్డం కొమరయ్య మాజీ సర్పంచ్ గడ్డం రాజు మండల పార్టీ ఉపాధ్యక్షుడు రవి పుప్పాల భీమయ్య మండల యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ మంచిక హరీష్ పోతు శంకర్ మండల యూత్ ప్రధాన కార్యదర్శి సంఘం శ్రీకాంత్ బొల్లం బక్కయ్య మాజీ ఉపసర్పంచ్ కంకణాల రాజు మండల యూత్ సహాయ కార్యదర్శి పుట్టా అఖిల్ పిఎసిఎస్ డైరెక్టర్ ఎడ్ల రవీందర్ గ్రామ పార్టీ కన్వీనర్ చిప్ప ప్రశాంత్ మాజీ ఎస్ఎంసి చైర్మన్ కొమ్ము రవి మినుముల దేవేందర్ దూడల ప్రకాష్ చిప్ప రాజు యశోద నర్సింగ్గం పిండి శ్రీను బూర ప్రశాంత్ మినుముల బిక్షపతి మినుముల పాపయ్య మినుముల రాజయ్య ధారబోయిన రవి చిప్ప లింగయ్య పుట్ట మధు రవి యాదగిరి సాంబయ్య అశోక్ అభిరామ్ సదయ్య ఐలయ్య బిక్షపతి లచ్చన్న రాజు మల్లయ్య తిరుమలేష్ కొమరయ్య యాదగిరి బాబు శ్రీరామ్ మూర్తి రవి కుమార్ రమేష్ మల్లయ్య మరియు ఎల్లయ్య తో పాటు తదితరులు ఉన్నారు.

## మాకు న్యాయం చేయండి

- ట్రాక్టర్ యజమాని ఇంటి ముందు వంటావార్పు..
- న్యాయపోరాటానికి దిగిన బాధితులు..
- నష్టపరిహారం కోసం నెలలుగా ఎదురుచూపు..
- పోలీస్ స్టేషన్ లో తమకు న్యాయం జరగలేదని ఆవేదన..
- మృతుడి భార్య సహా ఇద్దరు పిల్లలు కుటుంబ సభ్యులతో మౌన పోరాటానికి దిగిన వైనం









వరంగల్ ప్రతినిధి, అక్టోబర్ 07,తరంగాలు : ఇసుక ట్రాక్టర్ ప్రమాదంలో మృతి చెందిన బాదిత కుటుంబ సభ్యులకు చెల్లిస్తానన్న నష్టపరిహారం చెల్లించకపోవడంతో ట్రాక్టర్ యజమాని ఇంటి ముందు మృతుని కుటుంబ సభ్యులు బైఠాయించి మౌన పోరాటానికి దిగిన ఘటన వర్ధన్నపేట మండలం కట్ర్యాల గ్రామంలో మంగళవారం చోటుచేసుకుంది.వివరాల్లోకి వెళితే వర్ధన్నపేట మండలం కట్రియాల గ్రామానికి చెందిన ఇటికాల రవి అనే వ్యక్తి అదే గ్రామానికి చెందిన ఇసుక ట్రాక్టర్ యజమాని కరీమ్ వద్ద డ్రైవర్ గా పనిచేస్తున్నాడు. అయితే గత కొన్ని నెలల క్రితం ఇసుక ట్రాక్టర్ ప్రమాదంలో ఇటికాల రవి మృతి చెందాడు.దింతో ఇరు వర్గాల పెద్ద మనుషుల సమక్షంలో ఇసుక ట్రాక్టర్ యజమాని కరీమ్ మృతుడి కుటుంబానికి నష్టపరిహారం చెల్లిస్తానని ఒప్పందం కుదుర్చుకున్నాడు. ఒప్పందం ప్రకారం దహన సంస్కారాలకు మరియు పదవరోజు పెద్దకర్మ కార్యక్రమానికి కొంత నష్టపరిహారాన్ని అందజేశాడు. మిగిలిన నష్ట పరిహారం చెల్లించడానికి మరికొంత సమయం కావాలని పెద్ద మనుషుల సమక్షంలో బాండ్ పేపర్ రాసి ఇచ్చాడు. ట్రాక్టర్ యజమాని ఇచ్చిన సమయం దాటిపోయినప్పటికీ ఎన్నిసార్లు అడిగిన నష్టపరిహారం చెల్లించకపోవడంతో విసిగెత్తిన బాధితులు వర్ధన్నపేట పోలీసులను ఆశ్రయించారు. పోలీస్ స్టేషన్లో కూడా బాధితులకు న్యాయం జరగకపోవడంతో చేసేదేమీ లేక బాధిత కుటుంబ సభ్యులు ట్రాక్టర్ యజమాని ఇంటి ముందు బైఠాయించి మౌన పోరాటానికి దిగి వంటావార్పు చేపట్టారు.దీంతో ట్రాక్టర్ యజమాని ముఖం చాటేసి పరారయ్యాడు. పైగా పోలీసులకు పదేపదే ఫోన్లు చేసి తన ఇంటి వద్ద రాద్దాంతం చేస్తున్న వారిని ఇంటి వద్ద నుండి పంపించాలని పోలీసులతో మొర పెట్టుకోవడంతో..

పోలీసులు చేరుకొని ఆందోళనకారులకు నచ్చజెప్పి ఆందోళనను స్వయంగా పోలీసులు విరమింప చేశారు. పైగా బాధితులకు న్యాయం చేస్తామని చెప్పడంతో బాధితులు ఆందోళన విరమింప చేసి వెళ్లిపోయారు.

## సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి పై జరిగిన ఘటన కాదు ఇది రాజ్యాంగం మీద న్యాయ వ్యవస్థ మీద ప్రజాస్వామ్యం పై జరిగిన దాడి

- గుగులోత్ కిషన్ నాయక్
- గిరిజన సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు



మహబూబాబాద్, ప్రతినిధి, అక్టోబర్. 07, తరంగాలు:భారతదేశ సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ భూషణ్ రామకృష్ణ గావాయి మీద సుప్రీం కోర్టు ఆవరణలో బూటుతో దాడి చేయడం అమానుష చర్య. ఈ ఘటన సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి పై జరిగిన ఘటన కాదు ఇది రాజ్యాంగం మీద న్యాయ వ్యవస్థ మీద ప్రజాస్వామ్యం పై జరిగిన దాడిగా భావిస్తున్నాం. భారతదేశానికి దిశా దశ న్యాయవ్యవస్థ అందించే చీఫ్ జస్టిస్ మీద దాడి జరిగిందని సామాన్య మధ్యతరగతి వర్గాల కు పీడిత శ్రామిక వర్గాలకు న్యాయం ఎక్కడ జరుగుతుంది బేషరతుగా అతనిపై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేసి కోర్టు నుండి బహిష్కరించాలి బిజెపి ప్రభుత్వం రాజ్యాంగంలో హక్కులను సక్రమంగా అమలు చేయక రాజ్యాంగం కాలరాస్తూ సనాతన ధర్మాన్ని ప్రోత్సహిస్తూ రాజ్యాంగ విలువలను కాలరాయడం శోచనీయం ప్రజాస్వామ్యము రక్షించుకొనుటకు రాజ్యాంగంలో హక్కులు చట్టములను అమలు కోసం పోరాటం చేయాలని ప్రజాస్వామ్యవాదులు మేధావులు ఖండించాలని కిషన్ నాయక్ డిమాండ్ చేశారు.

## రాయపర్తి మండలంలో బిఆర్ఎస్ కు భారీ షాక్



రాయపర్తి, అక్టోబర్ 07,తరంగాలు : వరంగల్ జిల్లా రాయపర్తి మండలంలోని మహబూబ్నగర్ గ్రామంలో బీఆర్ఎస్ పార్టీకి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. సుమారు 30 కుటుంబాలు బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి, పాలకుర్తి నియోజకవర్గ శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ సందర్బంగా పార్టీలో చేరిన వారికి కాంగ్రెస్ కండువా కప్పి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే మా పార్టీ లక్ష్యం. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల పక్షంలో పని చేస్తోంది. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, విద్య, వైద్యం, వ్యవసాయం రంగాల్లో విశేషమైన మార్పులు తీసుకువస్తున్నామన్నారు. ఈ అభివృద్ధిని చూసి ప్రజలు కాంగ్రెస్ వైపు ఆకర్షితులు అవుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఈదుల కంటి రవీందర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు,మండల నాయకులు, కాంగ్రెస్ పార్టీ స్థానిక నాయకులు, యువకార్యకర్తలు, మహిళా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి గెలుపే లక్ష్యంగా కృషి చేయాలి

**బిజెపి రాష్ట్ర నాయకులు, వరంగల్ అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు**





వరంగల్ ప్రతినిధి, అక్టోబర్ 07,తరంగాలు : రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థుల గెలుపునకు ప్రతీ కార్యకర్త కృషి చేయాలని బిజెపి రాష్ట్ర నాయకులు, వరంగల్ అర్బన్ కో–ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు కోరారు.హంటర్ రోడ్ లోని సత్యం కన్వెన్షన్ నందు భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ఆధ్వర్యంలో నిర్వహించిన స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు, వరంగల్ అర్బన్ కో–ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రదీప్ రావు మాట్లాడుతూ ప్రధాని మోదీ చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలను బూత్ స్థాయిలో ఉన్నటువంటి నాయకులు అందరూ కలిసి పథకాలను ప్రజలకు అర్థమయ్యే విధంగా తెలియజేయాలన్నారు.

ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా అధ్యక్షులు గంటా రవికుమార్, జిల్లా ఎన్నికల కన్వీనర్ %డ% మాజీ శాసనసభ్యులు ఆరూరి రమేష్, మాజీ పార్లమెంట్ సభ్యులు అజ్మీరా సీతారాం నాయక్, మాజీ శాసనసభ్యులు కొండేటి శ్రీధర్, డాక్టర్ టి రాజేశ్వరరావు, మాజీ జిల్లా అధ్యక్షులు ఎడ్ల అశోక్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వన్నాల వెంకటరమణ, కుసుమ సతీష్, రత్నం సతీష్ షా, గురుమూర్తి శివకుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి బాకం హరిశంకర్, మల్లాడి తిరుపతిరెడ్డి, గోగుల రాణా ప్రతాప్ రెడ్డి, %ూూాజూ% చైర్మన్ జక్కు రమేష్, వనం రెడ్డి, పార్లమెంట్ కన్వీనర్ తాళ్లపల్లి కుమారస్వామి, మాజీ జెడ్పిటిసి సునీత మరియు స్థానిక సంస్థ ఎన్నికల మండల ప్రబారీలు, కన్వీనర్లు, మండల అధ్యక్షులు, మరియు జిల్లా మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీ వాల్మీకి మహర్షి జయంతి వేడుకల్లో పాల్గొన్న వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య





హన్మకొండ ప్రతినిధి, అక్టోబర్ 07,తరంగాలు : మడికొండలో మహాకవి వాల్మీకి మహర్షి జయంతి – స్వర్ణోత్సవ వేడుకలకు వరంగల్ పార్లమెంటు సభ్యులు డాక్టర్ కడియం కావ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వాల్మీకి మహర్షి ఆలయంలో స్వామివారిని దర్శించుకుని ఎంపీ డా. కడియం కావ్య ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంపీ డా. కడియం కావ్య మాట్లాడుతూ, వాల్మీకి మహర్షి మన సంస్కృతి, సాహిత్యానికి అజరామరమైన మార్గదర్శి అన్నారు. ఆయన రచించిన రామాయణం భారతీయ జీవన విధానానికి, నైతికతకు ప్రతిబింబం. సమాజంలో ప్రతి ఒక్కరూ వాల్మీకి మహర్షి చూపిన సద్గుణాలను ఆచరించాలి అని తెలిపారు. మన సమాజ అభివృద్ధి, సాంస్కృతిక విలువల పరిరక్షణలో వాల్మీకి మహర్షి ఉపదేశాలు యుగయుగాలకూ మార్గదర్శకం అని పేర్కొన్నారు.

అలాంటి మహర్షి జయంతి స్వర్ణోత్సవం మనందరికీ గర్వకారణం అన్నారు. వాల్మీకి కమ్యూనిటీ భవన నిర్మాణానికి కృషి చేస్తానని ఎంపీ తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వాల్మీకి సంఘ ప్రతినిధులు, పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

# పర్యాటక రంగ అభివృద్ధికి అధికారులు సమన్వయంతో కృషి చేయాలి

**పార్లమెంట్ నియోజకవర్గ పరిధి ఆలయాల అభివృద్ధిపై పురావస్తు శాఖ అధికారులతో వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య సమీక్షసమావేశం**

వరంగల్ ప్రతినిధి, అక్టోబర్ 07,తరంగాలు : వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ పర్యాటక రంగ అభివృద్ధికి అధికారులు సమన్వయంతో కృషి చేయాలని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. మంగళవారం హనుమకొండలోని కనకదుర్గ కాలనీలోని తన కార్యాలయంలో పురావస్తు శాఖ అధికారులతో పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య సమీక్షసమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ, ఉమ్మడి వరంగల్ జిల్లాలోని చారిత్రక ఆలయాలు, కాకతీయ వారసత్వ సంపదను పునరుద్ధ రించాలంటూ పురావస్తు శాఖ అధికారులకు ఎంపీ సూచించారు. తెలంగాణ రాష్ట్ర సంస్కృతి, ఆధ్యాత్మిక వారసత్వాన్ని భవిష్యత్ తరాలకు అందించాలంటే ఆలయాల పునరుద్ధరణ పనులు చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు వరంగల్ వేయి స్తంభాల ఆలయంలోని కల్యాణ మండపం మరమ్మతులు, విగ్రహ ప్రతిష్టాపన, శ్రీ భద్రకాళి ఆలయం, చిల్పూర్ లోని శ్రీ బుగులు వెంకటేశ్వరస్వామి ఆలయాల అభివృద్ధి తో పాటు, భూపాలపల్లి జిల్లాలోని నపాక ఆలయం, కోటగుళ్లు, రెడ్డి గుడి ప్రత్యేక శిలలపై నిర్మితమైన ఆలయాల పునరుద్ధరణకు పైలెట్ ప్రాజెక్టు కింద పనులు వేగవంతం చేయాలని సూచించారు. అలాగే వరంగల్ కోటలో ఉన్న 14 ఆలయాలకు పునరుద్ధరణ పనులను పూర్తి చేయాలన్నారు. వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గంలోని శంబునిగుడి, గణపేశ్వర స్వామి దేవాలయం (కోటగుల్లు), ఏకవీర/ఎల్లమ్మ ఆలయం, రెడ్డి గుడి దేవాలయం, త్రికూట దేవాలయాలు, కోటబురుజులు (ద్వారాలు), సర్వయ్ పాపారాయుడు కోట, పాండవులు గుట్ట, సర్వతోభద్ర టెంపుల్,వేణుగోపాల స్వామి దేవాలయం,పద్మాక్షి ఆలయం, పంచకూటాలయాలను ఆర్కియాలజీ సర్వే ఆఫ్ ఇండియాకు కేటాయిస్తే ఆలయాల అభివృద్ధి మరింత జరుగుతుందని వెంటనే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకువెళ్తానని ఎంపీ తెలిపారు. అనంతరం పురవస్తు శాఖ అధికారులు, స్థానిక శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డితో కలిసి వేయి స్తంభాల ఆలయాన్ని ఎంపీ డా. కడియం కావ్య స్వయంగా పరిశీలించారు.ఈ కార్యక్రమంలో ఆర్కియాలజిస్ట్ సూపరింటెండింగ్ నిహిల్ దాస్, అసిస్టెంట్ సూపరింటెండింగ్ ఆర్కియాలజిస్ట్ రోహిణి పాండే, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## ఖమ్మం పరిశుభ్రత బాధ్యత ప్రజలదే

**నగరాన్ని ఆదర్శంగా తీర్చి దిద్దుదాం- ప్రజలకు మంత్రి తుమ్మల సూచన**

ఖమ్మం,అక్టోబర్7 ఖమ్మం నగరాన్ని అందంగా తీర్చి దిదద్దడంతో పాటు, పరిశుభ్రంగా ఉంచడమే లక్ష్యమని, అందుకు ప్రజలు కూడా సహకరించాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. నగరంలో రోడ్లు, డ్రైనేజీలకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఖమ్మం పట్టణం గతంలో చిన్న పంచాయతీగా ఉండేది, కేవలం 4 వేల జనాభా మాత్రమే ఉండేవాళ్లు అన్నారు. ఇక, మీ డివిజన్లను మీరే పరిశుభ్రంగా ఉంచుకోవాలి, డివిజన్ కు కావలసిన మౌలిక సదుపాయాలు కమిషనర్ అభిషేక్ అగస్త్యను సంప్రదించండి అని సూచించారు. మన కార్పొరేషన్ ను చూసి ఇతర ప్రాంతాలు నేర్చుకునేలా ఉండాలి అన్నారు. నగరం ప్రశాంతమైన వాతావరణం ఉండాలి, కక్ష్యలకు, కార్పణ్యాలకు దూరంగా ఉండాలని మంత్రి తుమ్మల కోరారు. అయితే, ఉన్నతమైన చదువులు చదివితే ఆ కుటుంబం పేదరికాన్ని వీడుతుంది అని మంత్రి నాగేశ్వరరావు తెలిపారు. నగర వాసులకు హైదరాబాద్, అమెరికా కంటే మంచి చదువు ఖమ్మం నగరానికి వస్తుంది అని భరోసా ఇచ్చారు. పోలీసులకు సూచించా పార్టీల పరంగా పోలీసులు ఎవరి పైనా కేసులు పెట్టొద్దని.. అలాగే, రోడ్ల వెడల్పు కోసం నాయకుల ఇండ్ల అయినా కొంత తీసుకోక తప్పదు అన్నారు. బైపాస్ రోడ్డు వేసినప్పుడు నన్ను తిట్టుకున్నారు, ఇప్పుడు బైపాస్ రోడ్డు కూడా జామ్ అవుతుంది.. ఇంకా రెండు మూడు వందల కోట్ల రూపాయలు సీఎం రేవంత్ రెడ్డినీ అడిగి తీసుకుని వస్తాను.. గుడిసెల్లో బ్రతికే పేదలకు ఇళ్లు ఇచ్చే బాధ్యత నాది అని హామీ ఇచ్చారు. పేదలకు మంచి చేసే విధంగా రాజకీయం ఉండాలి, ఇబ్బంది పెట్టే విధంగా ఉండకూడదని తుమ్మల నాగేశ్వరరావు వెల్లడించారు.

## కొమురం భీమ్ ఆశయసాధనకు కృషి

- ఆదివాసీల అభివృద్ధితోనే ఇది సాధ్యం
- వర్ధంతి సందర్భంగా నివాళి అర్పించిన మంత్రి సీతక్క



హైదరాబాద్,అక్టోబర్7 ఆదివాసీల అభివృద్ధితోనే కొమరం భీం ఆశయాలు నెరవేరుతాయని మంత్రి సీతక్క చెప్పుకొచ్చారు. ఆయన ఆశయాల కోసం తమ ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు. ఐటీడీఏ ఏర్పాటులోనూ కొమరం భీం స్ఫూర్తి ఉందన్నారు. ఆదివాసీల ఆరాధ్య దైవం కొమరం భీం వర్ధంతి సందర్భంగా ట్యాంక్ బండ్‌పై ఆ మహానీయుడు విగ్రహానికి మంత్రి సీతక్క పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. కొమరం భీం వర్ధంతిని అధికారికంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని.. దానికి అనుగుణంగా ప్రత్యేక జీవో ఇచ్చామని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఆ మహానాయకుడి వర్ధంతి కార్యక్రమాలను ఘనంగా నిర్వహిస్తున్నామని చెప్పారు. కొమరం భీం పోరాటం..

ఆత్మగౌరవం కోసం చేసిన పోరాటమని చెప్పుకొచ్చారు. మా గుడాల్లో మా రాజ్యం కావాలని మా అడవుల మీద మాకు హక్కు ఉండాలని పోరాటం చేశారని గుర్తు చేశారు. వారి పోరాటాల ఫలితంగానే రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్, తొలి ప్రధాని నెహ్రూ ఆదివాసి గిరిజనులకు రాజ్యాంగంలో ప్రత్యేక రక్షణలు కల్పించారని తెలిపారు. కొమరం భీం స్ఫూర్తితో గిరిజన మంత్రిత్వ శాఖ ఏర్పాటు అయ్యిందని వెల్లడించారు.

## చెవిరెడ్డి మొహిత్ రెడ్డికి షాక్

**మద్యం కేసులో ముందస్తు బెయిల్ నిరాకరణ**



అమరావతి,అక్టోబర్7: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా సంచలనంగా మారిన మద్యం కుంభకోణం కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. మద్యం కుంభకోణం కేసులో వైసీపీ నేత చెవిరెడ్డి మోహిత్ రెడ్డికి హైకోర్టు ముందస్తు బెయిల్ నిరాకరించింది. బెయిల్ మంజూరు చేయాలని హైకోర్టును ఆశ్రయించిన విషయం తెలిసింది. ఈ మేరకు మోహిత్ రెడ్డి పిటిషన్‌పై మంగళవారం విచారణ జరిగింది. విచారణ చేపట్టిన న్యాయస్థానం ముందస్తు బెయిల్ మంజూరు చేసేందుకు నిరాకరించింది. సుదీర్ఘ వాదనల అనంతరం ఇవాళ ముందస్తు బెయిల్ పిటీషన్‌ను హైకోర్టు కొట్టివేసింది. మద్యం కుంభకోణం కేసులో ముందస్తు బెయిల్ మంజూరు చేయాలని కోరుతూ మోహిత్‌రెడ్డి హైకోర్టును ఆశ్రయించారు. తుడా చైర్మన్‌గా ఉండగా మద్యం ముడుపులు తరలించేందుకు అధికార వాహనాలు వాడారనేది తనపై ఆరోపణలు ఉన్నాయి. తన ప్రతిష్ఠను దిగజార్చేందుకు కేసులో ఇరికించారని, దర్యాప్తుకు సహకరిస్తానని, కోర్టు విధించే షరతులకు కట్టుబడి ఉంటానని మోహిత్‌రెడ్డి తెలిపారు. ఈ అంశాలు పరిగణనలోకి తీసుకొని తనకు ముందస్తు బెయిల్ మంజూరు చేయాలని హైకోర్టను ఆశ్రయించారు. ఈ మేరకు ఇవాళ విచారణ చేపట్టి న్యాయస్థానం పిటిషన్‌ను కొట్టివేసింది.

## రూ.300కోట్ల దాల్ ట్రేడ్ కేసు

**తెలుగు రాష్ట్రాల్లో ఐటి సోదాలు**




హైదరాబాద్,అక్టోబర్7 తెలుగు రాష్ట్రాల్లో పలుచోట్ల ఐటీ సోదాలు జరుగుతున్నాయి. ఏపీ, తెలంగాణలోని 25 చోట్ల అధికారులు తనిఖీలు చేపట్టారు. రూ.300కోట్ల దాల్ ట్రేడ్ కేసులో హైదరాబాద్, గుంటూరు, విజయవాడ, కర్నూలు, విశాఖపట్నం ప్రాంతాల్లో సోదాలు కొనసాగుతున్నాయి. ఏపీలో గత ప్రభుత్వ హయాంలో పలు ట్రేడింగ్ కంపెనీలు భారీగా నగదు లావాదేవీలు జరిపినట్లు అధికారులు చెబుతున్నారు. 2024 ఎన్నికల సమయంలోనూ భారీగా నగదు విత్‌డ్రా చేసినట్లు ఐటీ శాఖ గుర్తించింది. పలు ట్రేడింగ్ కంపెనీలు పౌరసరఫరాల శాఖ నుంచి అనుమతులు పొంది పప్పు దినుసులు సరఫరా చేయకపోయినట్లు ఆరోపణలు ఉన్నాయి. గతంలోనూ విశాఖపట్నంలో హిందుస్థాన్ ట్రేడర్స్, కర్నూలుల వీకేర్ గ్రూప్‌లో సోదాలు జరిగాయి.

## సంపాదకీయం

# న్యాయమూర్తులపై పని ఒత్తిడి !

మనదేశ జనాభాకు తగ్గట్లుగా హైకోర్టు, సుప్రీం కోర్టుల్లో న్యాయమూర్తుల సంఖ్యను పెంచాల్సిన తక్షణ అవసరం ఉంది. ఇప్పటికే కేసుల సంఖ్యపెరుగుతోంది. ఒక్కో కేసుకు దశాబ్దాల సమయం పడుతోంది. న్యాయమూర్తులపై ఒత్తిడి పెరుగుతోంది. రోజువారీ కేసులకే సమయం సరిపోవడం లేదు. ప్రపంచంలోనే అత్యధిక జనాభా ఉన్న మనదేశంలో సుప్రీంకోర్టుకు 34 మంది న్యాయమూర్తులు సరిపోతారా.. అనేది కీలక ప్రశ్న. ఇక హైకోర్టుల్లో 63 లక్షలకుపైగా, దిగువ కోర్టుల్లో దాదాపు ఐదు కోట్ల కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. పెండింగ్ కేసులు కొండలా పేరుకుపోవడం ఆందోళనకరం. అత్యున్నత న్యాయస్థానం చరిత్రలోనే ఎన్నడూలేనంత అత్యధికంగా 88,417 కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. న్యాయం ఆలస్యం కావడమంటే న్యాయం జరగకపోవడమే అనేది ప్రతి ఒక్కరూ గ్రహించాలి. ఎందుకంటే అండర్ ట్రయల్ ఖైదీలు కేసులు తెమలక ఏళ్లుగా జైళ్లల్లో మగ్గుతున్నారు. న్యాయం కోసం కోర్టు మెట్లు ఎక్కినా ఏళ్లతరబడి కేసులు తెమలడం లేదు. రాజకీయ కేసులు తప్ప క్రిమినల్ తదితర కేసులు తేల్చడం లేదు. ఈ క్రమంలో న్యాయమూర్తుల సంఖ్యను పెంచాలి. సుప్రీం కోర్టు బెంచ్‌లను పెంచాల్సిన అవసరాన్ని గుర్తించాలి.కోర్టుల్లో తగినంతమంది న్యాయమూర్తులను, సిబ్బందిని, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, మౌలిక సదుపాయాలు కల్పించాల్సి ఉంది. లోక్ అదాలత్‌లు లాంటివి నిర్వహించి ఇరుపక్షాలు అంగీకరించిన కేసులను పరిష్కరిస్తే కోర్టులపై ఒత్తిడి తగ్గుతుంది. తీర్పులకు సమయం నిర్దేశిరచాలనే వాదన కూడా వుంది. న్యాయస్థానాలకు పూర్తిస్థాయిలో సహకరించాల్సిన కేంద్రం అనేక సందర్భాల్లో అడ్డుపడటం, అడ్డగోలుగా విమర్శలు చేయడం పరిపాటిగా వుంది. న్యాయమూర్తుల నియామకానికి ప్రత్యేకంగా ఒక జ్యుడీషియల్ కమిషన్ ఉండాలన్న చర్చ చాలాకాలంగా వుంది. అయితే నేడు కొలీజియం వ్యవస్థ ఆ బాధ్యత నిర్వహిస్తోంది. కాని కేంద్రప్రభుత్వం తన రాజకీయ ప్రయోజనాల కోసం నియామకాలను తీవ్రంగా జాప్యం చేస్తోంది. ఏవో సాకులు చూపి తిరస్కరిస్తోంది. ఇంకొన్ని సందర్భాల్లో కొలీజియం, కేంద్ర న్యాయశాఖ మధ్య వివాదాస్పదం అవుతున్నవే వున్నాయి. భారత రాజ్యాంగం, పాలన, శాసన, న్యాయ వ్యవస్థల మధ్య స్పష్టమైన లక్ష్మణరేఖలను నిర్దేశించింది. పాలకులు వాటిని ఉల్లంఘించిన సందర్భాల్లోనే ఇటువంటి పరిస్థితి ఏర్పడుతోంది. నాగరిక సమాజంలో సత్వర న్యాయం అందించడం వ్యవస్థ బాధ్యత. అందుకోసం సుప్రీంకోర్టు తీసుకుంటున్న చొరవకు కేంద్రం వీలైనంత తోడ్పాటు నందించాలి. అప్పుడే పెండింగ్‌కు అడ్డుకట్టపడటంతోపాటు సత్వర న్యాయం అందేందుకు అవకాశముంటుంది. ఎందుకంటే ఇటీవల హైదరాబాద్ జర్నలిస్టుల హౌజింగ్ సొసైటీ కేసులో దాదాపు 17 ఏళ్ల నిరీక్షణ తరవాత పరస్పర విరుద్ద తీర్పులు వచ్చాయి. జస్టిస్ ఎన్‌వి రమణ ఇచ్చిన తీర్పుకు భిన్నంగా మళ్లీ తదుపరి సిజెఐ తీర్పు వచ్చింది. దీనిపై అప్పీల్‌కు వెళితే కేసును కొట్టివేశారు. ఇది సమాజంలో ఓ పేదవర్గాల కోసం ప్రభుత్వం అనుసరించి గృహ సంబంధ విషయం. దీంతో జర్నలిస్టులు రోడ్డున పడ్డారు. ఇందులోని మెరిట్స్‌ను గుర్తించక పోవడంతో జర్నలిస్టులు ఆందోళనకు కారణమయ్యింది. కేసులో ప్రభుత్వం కూడా గట్టిగా వాదనలు ఇవ్వలేకపోయింది. జర్నలిస్టులకు 17 ఏళ్ల క్రితం ఎందుకు ఇంటి స్థలాలు ఇవ్వాల్సి వచ్చిందో ధర్మాసనం ముందుంచ లేపోయింది. కేసు వేసిన వారు సైతం జర్నలిస్టుల ఆర్థిక స్థితిగతులను తెలుసు కోకుండా కోర్టుకు వెళ్లారు. ఇదంతా ఎందుకుంటే కేసు ఏదాదిలోనే తేలివుంటే సమస్య వచ్చేది కాదు. అప్పుడే ప్రభుత్వాలు తగిని నిర్నయాలు తీసుకునే వీలుండేది. కేవలం కోర్టుల్లో దశాబ్దన్నరం కాలంగా నలిగిపోచి చివరకు అన్యాయం జరగడంతో తమ సమస్యలపై నిరాహార దీక్షలు చేపట్టారు. రాష్ట్ర ప్రభుత్వం లోపం కూడా ఉంది. అందుకే కేసులు సత్వరంగా పరిష్కారం కావాలంటే న్యాయమూర్తుల సంఖ్యను ఇప్పుడున్న దానికి కనీసం పదివంతులు పెంచాలి.

అప్పుడు త్వరగా పరిష్కారం దక్కుతుంది. జైళ్లలో మగ్గుతున్న ఎందరికో ఊరట కలుగుతుంది. లేకుంటే కేసులు తేలకుండానే ట్రయల్ ఖైదీలు జైళ్లల్లో మగ్గాల్సి వస్తోంది. జాతీయ జ్యుడీషియల్ గ్రిడ్ ఇచ్చిన తాజా సమాచారం ప్రకారం 69,605 సివిల్, 18,887 క్రిమినల్ కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. ఈ సమస్యను పరిష్కరించేందుకు 2020 వేసవి సెలవుల సమయంలో అనేక సంస్కరణలను తీసుకొచ్చారు. ప్రస్తుత సిజెఐ బిఆర్ గవారు వేసవి సెలవుల్లోనూ పాక్షికంగా పనిచేసే పద్ధతిని తీసుకొచ్చారు. కొల్‌కతా, మహారాష్ట్ర హైకోర్టుల్లో కేసుల పెండింగ్ అత్యధికంగా ఉంది. జనాభాతో పోల్చితే న్యాయమూర్తుల నిష్పత్తి ప్రపంచ వ్యాప్తంగా పరిశీలిస్తే మనదేశంలోనే అత్యంత తక్కువగా ఉండటం కేసుల పెండింగ్‌కు కారణమవుతోందన్న వాదన ఉంది. . అమెరికాలాంటి దేశాల్లో సగటున ప్రతి 10 లక్షల జనాభాకు 150 మంది వరకూ న్యాయమూర్తులుండగా, మన దేశంలో 21 మంది న్యాయమూర్తులు మాత్రమే ఉన్నారు. కోర్టుల్లో కేసులు భారీగా పెరిగిపోవడానికి అనేక కారణాలున్నాయి. కేంద్ర ప్రభుత్వ, రాష్ట్ర ప్రభుత్వ కేసులతో న్యాయస్థానాలపై ఒత్తిడి తీసుకొస్తున్నాయి. దేశంలో కార్పొరేట్, అవినీతి, నేరగ్రస్థ రాజకీయాలు రోజురోజుకూ పెచ్చుమీరుతున్నాయి. చట్టసభల సభ్యుల్లో 45 శాతం మందికిపైగా క్రిమినల్ కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. ప్రాధాన్యతా క్రమంలో చట్ట సభల సభ్యులు, అధికారులపై కేసులను పరిష్కరించడం కూడా అత్యవసరం. ఇక ఇతర కారణాల విషయానికి వస్తే న్యాయవాదులు తరచూ వాయిదాలు కోరడం, స్థానికంగా పరిష్కరించదగినవి కూడా కోర్టులకు తీసుకురావడం తదితర కారణాల వల్ల అసంఖ్యాకంగా కేసులు పెరిగిపోతున్నాయి.

# దేశం నివ్వెర పోయే ఘటన

## చీఫ్ జస్టిస్‌పై దాడి అత్యంత హేయం



న్యూఢిల్లీ,అక్టోబర్7 దేశ సర్వోన్నత న్యాయస్థానం ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్ గవాయ్ పై మదం తలకెక్కించుకున్న ఓ న్యాయవాది బూటు విసిరి దాడికి యత్నించిన ఘటన అత్యంత హేయమైన చర్యగా చూడాలి. ఇది మాటలకు అందని ఆందోళనకర ఘటనగా చూడాలి. సుప్రీం కోర్టులో ఓ న్యాయవాది ఎంత మదమెక్కిన వాడు అయితే తప్ప ఇలాంటి ఉన్మాద చర్యకు పాల్పడడు. ఈ ఘటన దేశం యావత్తూ ఆందోళనకు గురిచేసింది. ప్రధాన న్యమూర్తిపైనే దాడికి తెగబడడం క్షమించరాని నేరం. సోమవారం అత్యున్నత న్యాయస్థానంలో, అదీ ఒక కేసు విచారణ సందర్భంగా వాదనలు జరుగుతుండగా దుండగ మనస్తత్వం నిలువెల్లా నింపుకున్న ఒక లాయర్ ఎలాంటి జంకుగొంకూ లేకుండా చీఫ్ జస్టిస్ పోడియం వైపు దూసుకెల్లి దాడికి తెగబడటాన్ని తీవ్రంగా పరిగణించాలి. అప్రమత్తమైన భద్రతా సిబ్బంది ఆ వ్యక్తిని అదుపులోకి తీసుకొని పోలీసులకు అప్పగించక పోయివుంటే..దాడి జరిగి ఉండేది. ఈ హఠాత్పరిణామం తెలిసిన దేశ ప్రజలు ఆందోళనకు గురయ్యారు. కోర్టులో తీవ్ర గందరగోళం నెలకొనగా, ఇటువంటి బెదిరింపులు తనను ప్రభావితం చేయబోవని జస్టిస్ గవాయ్ చూపిన నిబ్బరం న్యాయవ్యవస్థపై గౌరవాన్ని, మన జ్యుడీషియరీ ధృఢత్వాన్ని ఇనుమడింపజేసింది. జస్టిస్ గవాయ్ పై దాడి ఉదంతంపై దేశ వ్యాప్తంగా నిరసనలు వ్యక్తమవుతున్నాయి. రాజ్యాంగ రక్షణను అభిలషించే ప్రతి ఒక్కరూ చీఫ్ జస్టిస్‌పై దాడిని ఖండించాల్సిందే. స్టిస్ గవాయ్ పై దాడి సాదాసీదా యాదృచ్ఛికంగా చోటు చేసుకున్నది కాదు. జస్టిస్ గవాయ్ పై దాడి రాజ్యాంగానికి, ప్రజలకు అవమానం. గవాయ్ పై దాడిని తరతమ భేదం లేకుండా పార్టీలు, సంస్థలు, వ్యక్తులు నిరసిస్తున్నారు. చీఫ్ జస్టిస్ బాధ్యతలు స్వీకరించాక మే నెలలో తొలిసారి స్వంత రాష్ట్రం ముంబరు పర్యటనకు వెళ్లినప్పుడు, అక్కడి బిజెపి ప్రభుత్వం కనీస ప్రొటోకాల్ పాటించకుండా ఘోరంగా అవమానపర్చింది. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, డిజిపి, ముంబరు పోలీస్ కమిషనర్ వంటి ముఖ్య అధికారులు గవారు పర్యటనకు ఉద్దేశపూర్వకంగా డుమ్మాకొట్టారు. అనంతరం పొరపాటు జరిగిందని మహారాష్ట్ర సర్కార్ సుప్రీం కోర్టు ముందు తప్పు ఒప్పుకొని విచారం వ్యక్తం చేయాల్సి వచ్చింది. కర్తవ్య కార్యాచరణెళి వైవిధ్యభరిత భారతావనికి, రాజ్యాంగానికి తిరుగులేని రక్షణ కవచం. జస్టిస్ గవాయ్ చిత్తశుద్ధి, ఆయన ధృడచిత్తం అభినందనీయం. అయితే ఈ దాడికి కారణమైన శక్తులు ఎంతటి వారైనా శిక్షించాల్సిందే.

# స్థానిక ఎన్నికల్లో పోటీకి మల్లన్న సిద్ధం

- పార్టీకి గుర్తు కేటయించాలని
- హైకోర్టులో పిటిషన్
- తగు చర్యలు తీసుకోవాలసి ఇసిని ఆదేశించిన హైకోర్టు




హైదరాబాద్,అక్టోబర్7( తెలంగాణ రాజ్యాధికార పార్టీ స్థానిక ఎన్నికలకు సన్నద్ధం అవుతోంది. బిసిలకు రాజ్యాధికారం లక్ష్యంగా ఏర్పడ్డ ఈ పార్టీ రానున్న స్థానిక ఎన్నికల్లో సత్తా చాటాలని చూస్తోంది. ఈ మేరకు పార్టీ వ్యవస్థాపకులు, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న అలియాస్ చింతపండు నవీన్ తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. రాజకీయ పార్టీ గుర్తింపు, పార్టీ గుర్తుపై హైకోర్టులో మల్లన్న పిటిషన్ దాఖలు చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసేందుకు వీలు కల్పించాలని పిటిషనర్ నవీన్ కోరారు. ఈ పిటిషన్‌పై మంగళవారం హైకోర్టులో విచారణ జరిగింది. పిటిషనర్ అభ్యర్థనను పరిశీలించి చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఎన్నికల సంఘానికి హైకోర్టు ధర్మాసనం ఆదేశాలు జారీ చేసింది. కాగా.. తెలంగాణ రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్లు, రాజ్యాధికారం లక్ష్యంగా ఇటీవల తెలంగాణ రాజ్యాధికార పార్టీని తీన్మార్ మల్లన్న స్థాపించిన విషయం తెలిసిందే. సెప్టెంబర్ 17న తాజ్ కృష్ణ హోటల్‌లో పార్టీని స్థాపించారు. తెలంగాణ రాజ్యాధికార పార్టీ జెండాను ఎరుపు, ఆకుపచ్చ రంగుల్లో రూపొందించారు. జెండా మధ్యలో పిడికిలి బిగించిన చేయితో పాటు కార్మిక చక్రం, వరి కంకులు ఉన్నాయి. జెండాపై భాగంలో ఆత్మగౌరవం, అధికారం, వాటా నినాదాలను రాశారు. పిడికిలి కింది భాగంలో పార్టీ పేరును ముద్రించారు.

అయితే స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసేందుకు అవకాశం కల్పించాలని న్యాయస్థానాన్ని మల్లన్న కోరడం.. చట్టపరంగా చర్యలు తీసుకోవాలని హైకోర్టు ఆదేశించిన నేపథ్యంలో... మల్లన్నకుఎన్నికల సంఘం ఎలాంటి గుర్తును కేటాయిస్తుందో అన్న ఆసక్తి పెరిగింది.

# 16న మోడీ శ్రీశైలం పర్యటన ఖరారు

## ఏర్పాట్లను పరిశీలించిన బిజెపి అధ్యక్షుడు మాధవ్



నంద్యాల,అక్టోబర్:ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఈనెల 16న శ్రీశైలం క్షేత్ర పర్యటన ఖరారైందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ తెలిపారు. శ్రీశైలంలో ప్రధానమంత్రి నరేంద్ర మోది పర్యటించే ప్రదేశాలైన ఛత్రపతి శివాజి స్ఫూర్తి కేంద్రంలో ఏర్పాట్లను పరిశీలించినట్లు చెప్పారు. మంగళవారం శివాజి రాజదర్బార్, శివాజి ధ్యానమందిరం ఏర్పాట్లను ఎంపీ బైరెడ్డి శబరి రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ పరిశీలించారు. అనంతరం మాధవ్ మాట్లాడుతూ.. సరళీకృత జీఎస్టీ సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ అనే కార్యక్రమానికి ఈనెల 16న కర్నూలులో ప్రధాని మోదీ పాల్గొంటారని తెలిపారు. ప్రధాన మంత్రి మోదీ మొదటిసారిగా శ్రీశైలం రావడం శుభ పరిణామమని అన్నారు. ప్రధాని శ్రీశైలం పర్యటనతో క్షేత్ర వైభవం మరింత పెరుగుతుందన్నారు.

# చీఫ్ జస్టిస్‌పై దాడి అమానుషం

## దాడి చేసిన వ్యక్తిపై చర్యకు వెంకయ్య డిమాండ్



నెల్లూరు,అక్టోబర్7 భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్‌పై జరిగిన దాడి యత్నాన్ని మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు ఖండించారు. దాడికి ప్రయత్నం చేసిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఇది ఛీఫ్ జస్టిస్‌కి సంబంధించిన అంశం కాదు, సమాజానికి, వ్యవస్థకి సంబంధించిన విషయమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రజాప్రతినిధులు పార్టీ మారితే.. ఆ పార్టీ ద్వారా పొందిన పదవికి రాజీనామా చేయాలని వెంకయ్యనాయుడు తెలిపారు. రాజ్యాంగంలో 10వ షెడ్యూల్‌ని సవరించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. పార్టీ మారి మంత్రులు అవుతున్నారని ఆరోపించారు. చట్టానికి అతీతంగా ఎవరూ వ్యవహారించకూడదని సూచించారు. ప్రజలకి అందించే ఉచితాలు పరిధులు దాటుతున్నాయని వివరించారు. ప్రభుత్వాలు తాహతుకు మించి అప్పులు చేస్తున్నాయని చెప్పారు. ప్రభుత్వాలు అప్పులు తెచ్చేటప్పుడు, ఎలా తీరుస్తారో ప్రణాళికలు అసెంబ్లీలో చర్చించాలని ఆయన కోరారు. చట్టసభల్లో కుటుంబ సభ్యులని దూషించడం సరికాదని వెంకయ్యనాయుడు హితవు పలికారు. అలాంటి వారిపై చట్టాన్ని ప్రయోగించి, చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్య వ్యవస్థ మన దేశంలోనే ఉందని గుర్తుచేశారు. మనదేశ కీర్తిని ప్రతి ఒక్కరూ చాటాలని పిలుపునిచ్చారు.



ప్రజాప్రతినిధుల క్రిమినల్ కేసులుపై రెండేళ్లలోపే విచారణ జరగాలని చెప్పారు. ప్రభుత్వాలు కోర్టుల సంఖ్యలు పెంచి, జడ్జీలని నియమించాలని కోరారు. రాజకీయ వారసత్వానికి తాను వ్యతిరేకమని వెంకయ్య నాయుడు స్పష్టం చేశారు.




# డిజిటల్ చెల్లింపుల రంగంపై దృష్టి..

## పీఓఎస్ డివైజ్‌లను లాంచ్ చేసిన జోహో




డిజిటల్ చెల్లింపుల రంగంలో పాతుకుపోయిన ఫోన్ పే, జీపే, పేటీఎమ్‌కు సవాలు విసిరేందుకు అరట్టై రూపకర్త, జోహో కార్పొరేషన్ వ్యవస్థాపకులు శ్రీధర్ వెంబు సిద్ధమయ్యారు. ఆయన సారథ్యంలోని జోహో తాజాగా పాయింట్ ఆఫ్ సేల్ డివైజ్‌లను మార్కెట్‌లోకి ప్రవేశపెట్టింది. వీటి సాయంతో వ్యాపారులు కస్టమర్ల నుంచి నేరుగా చెల్లింపులు స్వీకరించగలుగుతారు. తన సాఫ్ట్‌వేర్ ఎకోసిస్టమ్‌తో ఈ డివైజెస్‌ను ఏకం చేయాలనే వ్యూహంతో సంస్థ ముందుకెళు తోంది. దేశీ యాప్ అరట్టైతో జోహో పే చెల్లింపుల వ్యవస్థను త్వరలో అనుసంధానం చేస్తామని శ్రీధర్ వెంబు తెలిపారు పేమెంట్ ఎగ్రిగేటర్ సేవలు అందించేందుకు గతేడాది జోహోకు ఆర్బీఐ అనుమతులు లభించాయి. ఆన్‌లైన్ చెల్లింపులకు సంబంధించి పలు సాఫ్ట్‌వేర్‌లతో కూడిన ప్రత్యేక సూట్‌ను జోహో ఇప్పటికే లాంచ్ చేసింది. ఇక తాజా పీఓఎస్ డివైజులతో వ్యాపారులు కస్టమర్ల నుంచి డెబిట్ కార్డు,

క్రెడిట్ కార్డు, యూపీఐ, మొబైల్ వాలెట్ల ద్వారా డబ్బులు స్వీకరించగలుగుతారు గ్లోబల్ ఫిన్ టెక్ రంగం, డిజిటల్ చెల్లింపుల సాధనాలపై తాము దృష్టిపెట్టినట్టు శ్రీధర్ వెంబు తెలిపారు. ఈ దిశగా ఎన్‌పీసీఐకి చెందిన ఎన్‌బీబీఎల్‌తో తాము భాగస్వామ్యాన్ని ఏర్పాటు చేశామని చెప్పారు. భారత చెల్లింపుల వ్యవస్థను బలోపేతం చేసేందుకు, వ్యాపార వర్గాలకు చెల్లింపుల విధానాల్లో ఎదురవుతున్న సమస్యలకు పరిష్కారాలు కనుగొనేందుకు ప్రయత్నిస్తున్నామని అన్నారు.

ఇదిలా ఉంటే, జోహోకు చెందిన అరట్టై యాప్‌కు క్రమంగా డిమాండ్ పెరుగుతోంది. రోజువారి కొత్త సైనప్‌ల సంఖ్యలో ఇటీవల దాదాపు 100 రెట్ల వృద్ధి కనిపించింది. ఈ డిమాండ్‌ను తట్టుకునే విధంగా జోహో సంస్థ తక్షణ ప్రాతిపదికన మౌలిక వసతులను సమకూర్చుకుంటోంది.




## మరింత పెరిగిన బంగారం ధర

బంగారం ధరలు రోజు రోజుకూ పెరుగుతున్నాయి. పసిడి పరుగులు ఆగడం లేదు. ప్రతిరోజు సరికొత్త గరిష్టాలకు చేరుకుంటూ రికార్డులు నమోదు చేస్తోంది. తాజాగా బంగారం ధర మళ్లీ పెరిగింది. మంగళవారం హైదరాబాద్‌లో 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రికార్డు గరిష్టానికి చేరింది. బంగారం ధరలు రోజు రోజుకూ పెరుగుతున్నాయి. పసిడి పరుగులు ఆగడం లేదు. ప్రతిరోజు సరికొత్త గరిష్టాలకు చేరుకుంటూ రికార్డులు నమోదు చేస్తోంది. తాజాగా బంగారం ధర మళ్లీ పెరిగింది. మంగళవారం హైదరాబాద్‌లో 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం రూ.1, 23, 850కు చేరింది. అలాగే 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం రూ.1, 15, 500ను తాకింది. మరోవైపు కిలో వెండి ధర రూ.1, 54, 350కు చేరింది.

పండగల సీజన్ కావడం, అంతర్జాతీయంగా మార్కెట్ల అస్థిరత, డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి పతనం బంగారం పెరుగుదలకు కారణంగా కనిపిస్తోంది. భౌగోళిక రాజకీయ అనిశ్చితుల నేపథ్యంలో పెట్టుబడిదారులు సురక్షిత ఆస్తుల వైపు మొగ్గు చూపుతుండడంతో బంగారానికి డిమాండ్ పెరుగుతోంది




## పీఓఎస్ డివైజ్‌లను లాంచ్ చేసిన జోహోరాంగ్ నంబర్‌కు యూపీఐ పేమెంట్ చేశారా.. ఇలా రిఫండ్ పొందండి..!

అక్టోబర్ 07: ఒకప్పుడు డబ్బులు ఎవరి అకౌంట్లోకైనా పంపించాలి అంటే బ్యాంకుకు వెళ్లి పెద్ద ప్రాసెస్ చేసేవాళ్ళం. కానీ కాలం మారుతున్నా కొద్దీ బ్యాంకింగ్ సిస్టంలో చాలా వేగంగా మార్పులు జరిగాయి. ఒక్క నంబర్‌తో మన ఫోన్ లోనే సెకనులో డబ్బులు పంపించుకుంటున్నాం. కానీ ఒక్కొక్కసారి డబ్బులు వేరే వాళ్లకు పంపించి చాలా కంగారు పడుతాం. డబ్బులు పోయాయని, తిరిగి ఎలా పొందాలని ఇబ్బంది పడుతాం. ఇక ఈ టెన్షన్‌కు గుడ్ బై చెప్పేందుకు, యూజర్లు సులభతరమైన ట్రాన్సక్షన్స్ చేసేందుకు సింపుల్ ఆప్షన్స్‌ని బ్యాంకింగ్ సిస్టం తీసుకువచ్చింది. అలాగే వేరే వాళ్లకు పంపి పోగుట్టుకున్న డబ్బులను కూడా తిరిగి పోందేందుకు అనేక ఆప్షన్స్‌ని తీసుకొచ్చింది. ఇప్పుడు ఆ వివరాలు అన్ని తెలుసుకుందాం..
ఎప్పుడైనా ఫోన్ పే, గూగుల్ పే, మరే ఇతర మాద్యమం ద్వారానైనా డబ్బులను వేరొకరికి పంపిస్తే.. ఆ ట్రాన్సక్షన్ డీటెయిల్స్‌ని రిపోర్ట్ చేస్తే తిరిగి డబ్బులు పొందొచ్చు.

## దానిమ్మ లేదా బీట్‌రూట్..

### ఏది ఎక్కువ ప్రయోజనకరంగా ఉంటుంది?



దానిమ్మ, బీట్‌రూట్ రెండూ ఆరోగ్యానికి చాలా మంచివి. కొందరు బీట్‌రూట్ ఇష్టపడితే, మరికొందరు దానిమ్మను ఇష్టపడతారు. అయితే, ఈ రెండింటిలో ఏది ఎక్కువ ప్రయోజనకరంగా ఉంటుందో నిపుణుడి నుండి తెలుసుకుందాం..

దానిమ్మజి
దానిమ్మలో యాంటీఆక్సిడెంట్లు, ఫైబర్, విటమిన్లు, మినరల్స్ వంటి పోషకాలు ఉంటాయి. ఇవి గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడం, జీర్ణక్రియను సరిచేయడం, రోగనిరోధక శక్తిని పెంచడం, క్యాన్సర్ వంటి వ్యాధులతో పోరాడటం, చర్మాన్ని కాపాడటం వంటి అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి. రక్తహీనతతో బాధపడేవారికి దానిమ్మ చాలా ఉపయోగకరంగా ఉంటుంది.
బీట్‌రూట్
బీట్‌రూట్ అనేది ఒక దుంప జాతికి చెందిన కూరగాయ, ఇది చూడటానికి ముదురు ఎరుపు లేదా ఊదా రంగులో ఉంటుంది. దీనిని పచ్చిగా, ఉడికించి, లేదా వేయించి తినవచ్చు. ఇందులో విటమిన్లు, ఖనిజాలు, యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి, ఇవి గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి, రక్తపోటును తగ్గించడానికి, రోగనిరోధక శక్తిని పెంచడానికి సహాయపడతాయి. బీట్‌రూట్‌తో జ్యూస్‌లు, సలాడ్‌లు, ఇతర వంటకాలను తయారు చేస్తారు.
ఏది మంచిది?
రక్తహీనతను నివారించడానికి, హిమోగ్లోబిన్‌ను పెంచడానికి దానిమ్మ, బీట్‌రూట్ రెండూ మంచివే.
బీట్‌రూట్‌లో ఇనుము, ఫోలిక్ యాసిడ్ అధికంగా ఉంటాయి, ఇవి ఎర్ర రక్త కణాల ఉత్పత్తికి సహాయపడతాయి. దానిమ్మలో కూడా ఇనుము, విటమిన్ సి, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి, ఇవి హిమోగ్లోబిన్‌ను పెంచడంలో కీలక పాత్ర పోషిస్తాయి. రక్తహీనత ఉన్నవారు ఈ రెండింటినీ కలిపి రసం చేసుకుని తాగడం వల్ల మంచి ఫలితాలు పొందవచ్చు. అయితే, ఈ రెండింటిలో ఇనుము పరిమాణం మారవచ్చు. ఉదాహరణకు, 1 మీడియం సైజు బీట్‌రూట్‌లో దాదాపు 0.8 మి.లీ ఇనుము ఉంటుంది. దానిమ్మ విషయంలో, 1 మీడియం సైజు దానిమ్మలో 0.3 మి.లీ ఇనుము ఉంటుంది. కాబట్టి, మీరు మీ రక్తాన్ని పెంచుకోవాలనుకుంటే, బీట్‌రూట్ మంచి ఎంపిక అని నిపుణులు సూచిస్తున్నారు.

## అవసరమైన దానికంటే ఎక్కువ విటమిన్లు తీసుకుంటున్నారా? ఇది తెలుసుకోండి..

గత మూడు, నాలుగు సంవత్సరాలుగా, విటమిన్లు లేదా సప్లిమెంట్లను తీసుకోవడం ఒక ట్రెండ్‌గా మారింది. కొంతమంది వాటిని తీసుకోవడం వల్ల శరీరం ఫిట్‌గా ఉంటుందని, బలహీనతను నివారిస్తుందని భావిస్తారు. అయితే, శరీరంలో విటమిన్ లోపం ఉన్నప్పుడే డాక్టర్ సూచించిన విటమిన్ తీసుకోవడం ముఖ్యం. చాలా మంది విటమిన్లను ఎక్కువ కాలం పాటు స్వయంగా తీసుకుంటూనే ఉంటారు. అయితే, అదనపు విటమిన్లు శరీరానికి కూడా హాని కలిగిస్తాయి.నిపుణుల అభిప్రాయం ప్రకారం, మీ శరీరంలో ఇప్పటికే తగినంత విటమిన్లు ఉండి , మీరు సప్లిమెంట్లు తీసుకుంటూ ఉంటే, అది కాలేయం, మూత్రపిండాలు, గుండె, నాడీ వ్యవస్థను ప్రభావితం చేస్తుంది. ఏదైనా విటమిన్ అధిక మోతాదులో తీసుకోవడం వల్ల శరీరానికి వివిధ రకాలుగా హాని కలుగుతుంది. ఉదాహరణకు, విటమిన్ ఎ అధికంగా తీసుకోవడం వల్ల కాలేయం దెబ్బతింటుంది.
ఎముకలు బలహీనపడతాయి. విటమిన్ డి అధికంగా తీసుకోవడం వల్ల కాల్షియం పేరుకుపోతుంది, మూత్రపిండాల్లో రాళ్లు వచ్చే ప్రమాదం పెరుగుతుంది. విటమిన్ బి6 అధిక మోతాదులో తీసుకోవడం వల్ల నరాల దెబ్బతినడం, జలదరింపు కలుగుతుంది. విటమిన్ అధిక మోతాదు కడుపు సమస్యలు, జీర్ణవ్యవస్థ సమస్యలకు కూడా కారణమవుతుంది.





విటమిన్లు అధికంగా తీసుకోవడం వల్ల శరీరానికి కలిగే హానిని వైద్యపరంగా విటమిన్ టాక్సిసిటీ అంటారు. కొన్ని సందర్భాల్లో, ఇది ప్రమాదకరం కూడా కావచ్చు. అందువల్ల, సూచించిన మోతాదులో మాత్రమే విటమిన్లు తీసుకోవడం ముఖ్యం.
అలాగే, రక్త పరీక్ష చేయించుకోకుండా విటమిన్లు తీసుకోకుండా జాగ్రత్త వహించండి. సప్లిమెంట్లకు బదులుగా, పండ్లు, కూరగాయలు, పాలు, పప్పుధాన్యాలు, గింజలు వంటి సమతుల్య ఆహారం నుండి విటమిన్లు పొందండి.

## కిడ్నీ వ్యాధులపై నీళ్లు చల్లండి



కిడ్నీల్లో రాళ్లు'.. ఈ సమస్య వినని వాళ్లుండరు. పెరుగుతున్న వాతావరణ ఉష్ణోగ్రతలతో ఈ సమస్యను ఇంకా ఎక్కువసార్లు వినాల్సి రావొచ్చు. ఒకవేళ అనుభవమూ కావొచ్చు. ఇందులో ఆశ్చర్యపోయేదేమీ లేదు. పెరుగుతున్న ఉష్ణోగ్రత, మారుతున్న జీవన శైలి కిడ్నీలను ప్రమాదంలోకి నెడుతున్నాయి. వాతావరణ మార్పులను మానవ మాత్రులు మార్చలేరు కాబట్టి. మనవంతు ప్రయత్నంగా ముందు జాగ్రత్తే మేలంటున్నారు యూరాలజిస్ట్ డాక్టర్. నందకుమార్ మధేకర్. వేడి వాతావరణంలో పనిచేసేవాళ్లు తమను తాము కాపాడుకునేందుకు చల్లని కబురు చెబుతున్నారు.పొడిగా, వేడిగా ఉండే వాతావరణంలో నివసించే వారిలో మూత్రపిండాల్లో రాళ్ల సమస్య ఇతర ప్రాంతాల వారికంటే ఎక్కువగా ఉంటుంది. వాతావరణ ఉష్ణోగ్రత 35 డిగ్రీల సెంటిగ్రేడ్ కంటే అయిదు నుంచి ఏడు డిగ్రీలు అధికంగా ఉన్నట్లయితే.. ఆ ప్రాంతంలో ఉండేవాళ్లలో మూత్రపిండాల్లో రాళ్లు ఏర్పడే సమస్యలు 30 శాతం పైగా ఎక్కువగా ఉంటాయని పరిశోధకులు హెచ్చరిస్తున్నారు. వాతావరణ ఉష్ణోగ్రత మధ్యస్థంగా (35 డిగ్రీ సెంటిగ్రేడ్ కన్నా తక్కువ ఉష్ణోగ్రత) ఉండే ప్రదేశం నుంచి వేడి ప్రదేశానికి (35 డిగ్రీ సెంటిగ్రేడ్ కంటే ఎక్కువ ఉష్ణోగ్రత) వలసవెళ్లి జీవించే వారిలో మూత్రపిండాల్లో రాళ్లు ఏర్పడుతున్నాయి.
కిడ్నీలో రాళ్లు ఏర్పడటానికి భౌగోళిక పరిస్థితులకు సంబంధం స్పష్టమవుతున్నది. గ్రామీణ, పట్టణాలలో ఆరుబయట, అధిక వేడి వాతావరణంలో చాలామంది పనిచేస్తుంటారు. కొంతమంది వృత్తి, ఉద్యోగ పనుల్లో పడి నీళ్లు తాగడం నిర్లక్ష్యం చేస్తుంటారు. కొన్ని పని ప్రదేశాల్లో నీళ్లు తాగేందుకు సరైన అవకాశం ఉండదు. టాయ్‌లెట్లు అందుబాటులో లేనప్పుడు, దూర ప్రయాణాలు చేస్తున్నప్పుడు మూత్రం రాకుండా ఉండేందుకు మహిళలు నీళ్లు తాగకుండా ఉంటారు. ఇటువంటి వారిలో మూత్రపిండాల్లో రాళ్లు ఏర్పడే ప్రమాదం ఉంది.

తరంగాలు
Tharangalu Daily News Paper
RNI . TELTEL / 2022 / 83463
బుధవారం 08-10-2025

టాలీవుడ్‌లో అందం, అభినయంతోపాటు డ్యాన్స్‌లోనూ ఇరగదీసే అతికొద్ది మంది మోడ్రన్ భామల్లో టాప్‌లో ఉంటుంది శ్రీలీల. అదిరిపోయే గ్లామరస్ పాత్రల్లో కనిపిస్తూనే.. మరోవైపు యాక్టింగ్‌తో మెస్మరైజ్ చేయడం ఈ బ్యూటీకున్న ప్రత్యేకత. హిట్టు, ఫ్లాపులతో సంబంధం లేకుండా బ్యాక్ టు బ్యాక్ సినిమాల్లో నటిస్తూ టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా నిలుస్తుంటుంది శ్రీలీల. ఈ భామ ప్రస్తుతం రవితేజతో కలిసి మాస్ జాతర సినిమాలో నటిస్తోంది.

ఈ మూవీ అక్టోబర్ 31న గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో ప్రమోషన్స్‌లో బిజీగా ఉంది శ్రీలీల టీం. కాగా శ్రీలీల కొత్త సినిమాకు సంబంధించిన వార్త ఒకటి ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతోంది. ఈ భామ ఫీ మేల్ సెంట్రిక్ సినిమాకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందట. ఎన్నో విజయవంతమైన చిత్రాలను ప్రేక్షకులకు అందించిన టాలీవుడ్ టాప్ ప్రొడక్షన్ హౌస్ వైజయంతీ మూవీస్ ఈ ప్రాజెక్ట్‌ను ప్లాన్ చేస్తున్నట్టు వార్త ఒకటి జోరుగా నడుస్తోంది.

మిస్టర్ బచ్చన్ సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయమైంది పూణే సుందరి భాగ్య శ్రీ బోర్సే. శ్రీలీలతోపాటు మరోవైపు ఈ భామ పేరు కూడా వినిపిస్తోంది. మరి వైజయంతీ మూవీస్ బ్యానర్ ఈ ఇద్దరిలో ఎవరితో లేడీ ఓరియెంటెడ్ సినిమా చేస్తుందనేది ఆసక్తికంగా మారింది. రాబోయే రోజుల్లో ఈ సినిమాపై మేకర్స్ నుంచి ఏదైనా క్లారిటీ వస్తుందేమో చూడాలి.



### టాప్ బ్యానర్ ఫీ మేల్ సెంట్రిక్ మూవీ ప్లాన్.. శ్రీలీల, భాగ్యశ్రీ బోర్సేలలో ఎవరో మరి..?

# కమల్, రజనీ మల్టీస్టారర్ మూవీ



తాను దర్శకత్వం వహించడం లేదన్న ప్రదీప్ రంగనాథ్

అగ్ర కథానాయకులు రజనీకాంత్, కమల్‌హాసన్ 46 ఏళ్ల తర్వాత కలిసి స్క్రీన్ పంచుకోనున్న విషయం తెలిసిందే. ఈ ప్రాజెక్ట్ అధికారికమైనప్పటినుంచి దీనికి సంబంధించిన అనేక వార్తలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. కోలీవుడ్ దర్శకుడు ప్రదీప్ రంగనాథన్ ఈ సినిమాకు దర్శకత్వం వహించనున్నట్లు వార్తలు వచ్చాయి. తాజాగా దీనిపై ఆయన స్పందిస్తూ... తాను ఈ ప్రాజెక్ట్‌లో భాగం కాదని తెలిపారు. ఆ సినిమాకు నాకు దర్శకత్వం ఆఫర్ వచ్చిందో, లేదో కూడా నేను చెప్పను. కానీ, నేను ఈ ప్రాజెక్ట్‌లో భాగం కాదు. ఎందుకంటే ప్రస్తుతం దర్శకత్వం మీద కంటే యాక్టింగ్ మీదే ఫోకస్ పెట్టాలనుకుంటున్నాను. కమల్-రజనీకాంత్ మల్టీస్టారర్ గురించి ఇంతకంటే ఏం చెప్పలేనని అన్నారు. నేను రజనీకాంత్‌కు వీరాభిమానిని. ఇప్పటివరకూ విడుదలైన ఆయన సినిమాలు మొదటిరోజు మొదటి ఆట చూశాను. 'డ్రాగన్' విడుదలయ్యాక ఆయన నన్ను ప్రశంసించారు. ఆ మాటలు ఎప్పటికీ మర్చిపోలేనని ప్రదీప్ తెలిపారు. ఇటీవల జరిగిన సైమా అవార్డుల వేడుకలో కమల్‌హాసన్ ఈ మల్టీస్టారర్ గురించి అధికారికంగా వెల్లడించారు. 'మీరు, రజనీకాంత్ కాంబినేషన్‌లో ఓ సినిమాను ఆశించవచ్చా' అని వ్యాఖ్యాత అడిగిన ప్రశ్నకు ఆయన ఆసక్తికర సమాధానమిచ్చారు. ప్రేక్షకులు మా కాంబినేషన్‌ను ఇష్టపడితే మంచిదే కదా.. వారు సంతోషంగా ఉంటే మాకూ ఆనందమే. మేమిద్దరం కలిసి నటించాలని ఎన్నోఏళ్లుగా ప్రయత్నిస్తూనే ఉన్నాం. కానీ, ఇన్ని రోజులు అది కుదర్లేదు. త్వరలోనే మీ ముందుకు కలిసిరానున్నాం.

# అప్పుడే ఓటిటిలోకి ఇడ్లీ కొట్టు


తమిళ స్టార్ హీరో ధనుష్ ఇటీవల ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చిన ఫ్యామిలీ ఎమోషనల్ డ్రామా తెలుగులో ఇడ్లీ కొట్టు. అక్టోబర్ 1న దసరా కానుకగా విడుదలైన ఈ సినిమా మొదటి షో నుంచే థియేటర్లలో మంచి హిట్ టాక్ దక్కించుకుంది. విమర్శకుల ప్రశంసలు, ప్రేక్షకుల ఆదరణ ? రెండింటిని సొంతం చేసుకుంది. ఇక తాజాగా ఈ సినిమా ఇప్పుడు ఓటీటీ ఎంట్రీకి సిద్ధమవుతున్నట్టు టాక్ నడుస్తోంది.రిలీజ్ అయిన నెల రోజుల్లోపే డిజిటల్ ప్రీమియర్‌కి వస్తుందన్న వార్త ఫ్యాన్స్‌లో హాట్ టాపిక్‌గా మారింది. ఇప్పటికే సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతున్న దాని ప్రకారం, ఇడ్లీ కడై ఓటీటీ హక్కులను నెట్‌ఫ్లిక్స్ సొంతం చేసుకొగా. ఈ సినిమా అక్టోబర్ 29 నుంచి నెట్‌ఫ్లిక్స్‌లో స్ట్రీమింగ్ కానుందని టాక్ వినిపిస్తోంది. అంటే, థియేటర్లలో ఇంకా రన్ అవుతున్నప్పుడే డిజిటల్ ఎ÷-లాట్‌ఫార్మ్‌కి రావడం పెద్ద సర్ప్రైజ్. ఇక ధనుష్ కేవలం హీరోగానే కాకుండా రైటర్, డైరెక్టర్, ప్రొడ్యూసర్‌గా కూడా పనిచేయడం ఈ మూవీకి మరింత హైప్ తెచ్చింది. అరుణ్ విజయ్, సత్యరాజ్, సముద్రఖని, నిత్యా మీనన్, షాలిని పాండే వంటి స్టార్స్ ఈ సినిమాలో కీలక పాత్రలు పోషించారు. గ్రామీణ నేపథ్యంలో నడిచే ఈ కథలో ధనుష్ 'మురుగన్' పాత్రలో కనిపిస్తాడు. కుటుంబ వారసత్వాన్ని కాపాడుకోవడం, ఆధునిక ఆశయాలను నెరవేర్చుకోవడం మధ్య కన్‌ఫ్యూజ్ అయ్యే యువకుడి



ఎమోషనల్ జర్నీని ఈ సినిమా చూపిస్తుంది. చివరికి తన మూలాలను తిరిగి చేరుకునే మురుగన్ పాత్రలో ధనుష్ నేచురల్ పెర్ఫార్మెన్స్ ఇచ్చారు. తిరుచిత్రంబలం తర్వాత నిత్యా మీనన్‌తో ఆయన జోడీ ఈ సినిమాకు మరో హైలైట్. జివి ప్రకాష్ మ్యూజిక్ కూడా సినిమాకు బలంగా నిలిచింది.

# కాంతారా మూవీకి క్రికెటర్ రాహుల్ ఫిదా

రిషబ్ శెట్టి స్వీయ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'కాంతార చాప్టర్ 1' దసరా కానుకగా ప్రేక్షకుల ముందుకువచ్చింది. ఈ సినిమాపై సినీ, రాజకీయ ప్రముఖులు ప్రశంసలు కురిపిస్తున్నారు. తాజాగా ఈ మైథలాజికల్ ఫిల్మ్‌కు స్టార్ బ్యాటర్ కేఎల్ రాహుల్ ఫిదా అయ్యారు. తన ఇన్‌స్టా స్టోరీలో దీనిపై పోస్ట్ పెట్టారు. కాంతార చాప్టర్ 1 చూశాను. మరోసారి రిషబ్ తన ప్రతిభతో మేజిక్ చేశారు. మంగుళూరు ప్రజల నమ్మకాన్ని తెరపై అద్భుతంగా చూపించారని కేఎల్ రాహుల్ రాసుకొచ్చారు. ఈ పోస్ట్‌కు కాంతార టీమ్ స్పందించింది. ఇది చూశాక ఎంతో గర్వంగా ఉందని నిర్మాణ సంస్థ తెలిపింది. ఇది టీమ్ అందరికీ నిజంగా విన్నింగ్ మూమెంట్ అని పేర్కొంది. కేఎల్ రాహుల్‌కు ధన్యవాదాలు తెలిపింది. కేఎల్ రాహుల్ తనకు 'కాంతార' సినిమా అంటే ఎంతో ఇష్టమని ఇటీవల చెప్పిన విషయం తెలిసిందే. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టుపై దిల్లీ క్యాపిటల్స్ విజయం సాధించిన తర్వాత రాహుల్ చేసుకున్న సెలబ్రేషన్స్ నెట్టింట వైరల్ అయ్యాయి. దీనిపై కేఎల్ స్పందిస్తూ.. మ్యాచ్ గెలిచాక సెలబ్రేషన్స్ నా ఫేవరెట్ సినిమాల్లో ఒకటైన 'కాంతార' స్ఫూర్తితో చేశాను. నేను ఇక్కడ ఆడుతూ పెరిగాను అని చెప్పడం నా సెలబ్రేషన్స్ ఉద్దేశం అని తెలిపారు.




# కార్తికేయ తొలిహీరో..అల్లరి నరేశ్



మిస్టరీ థ్రిల్లర్ నేపథ్యంలో తెరకెక్కిన 'కార్తికేయ' చిత్రం కోసం తొలుత అల్లరి నరేశ్‌ను అడిగారట. ఆయనను ఉద్దేశించి కథను సిద్ధం చేసుకున్నట్లు చందు మొండేటి తెలిపారు. ఈ సినిమా నిఖిల్ చేయగా టాలీవుడ్‌లో కొత్త ట్రెండ్ సెట్ చేసింది. హీరో నిఖిల్ కెరీర్‌లో బి÷-గగెస్ట్ బ్లాక్ బస్టర్‌గా నిలిచింది. సుమారు రూ.6 కోట్ల బ్జడెట్‌తో రూపొందిన ఈ సినిమా దాదాపు రూ.20 కోట్లు వసూళ్లు సాధించింది. ముందుగా ఈ కథను దర్శకుడు చందూ మొండేటి.. నరేశ్‌కే వినిపించారు. స్టోరీ తనకు బాగా నచ్చినా ఒక్క కారణంతో ఆయన ఈ చిత్రంలో నటించేందుకు అంగీకరించలేదు. అదేంటంటే.. సుబ్రహ్మణ్యపురం అనే గ్రామంలో సుబ్రహ్మణ్యస్వామి దేవాలయ నేపథ్యంలో రూపొందిన ఈ సినిమాలో పాములు ఎక్కువగా కనిపించిన సంగతి తెలిసిందే. ఆ సన్నివేశాలే ఈ సినిమాకి కీలకం.

వ్యక్తిగతంగా తనకు పాములంటే భయపడడం వల్ల నరేశ్ ఆ సినిమాని తిరస్కరించారట. ఓ ఇంటర్వ్యూలో ఆయనే ఈ వివరాలు పంచుకున్నారు. బయటేకాదు సినిమాల్లో కనిపించే పాముల దృశ్యాలను చూసినా ఇప్పటికీ భయపడతానన్నారు. ఈ సినిమాకి సీక్వెల్‌గా 'కార్తికేయ 2' రూపొందింది. 'కార్తికేయ' పార్ట్ 2 నిఖిల్‌కి జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకొచ్చింది. ఒకవేళ అల్లరి నరేశ్ 'కార్తికేయ'లో నటించి ఉంటే అప్పటి నుంచే ఆయన సీరియస్ కథల్లో కనిపించేవారేమో. సీరియస్ లుక్‌లో ప్రేక్షకులు తనని అంగీకరిస్తారా, లేదా? అనే సందేహానికి 'మహర్షి' చిత్రంలో పోషించిన రవిశంకర్ పాత్ర జవాబుగా నిలిచిందని, ఆ క్యారెక్టరే పవర్‌ఫుల్ స్టోరీల్లో నటించేందుకు ధైర్యాన్నిచ్చిందని నరేశ్ మరో సందర్భంలోనూ పంచుకున్నారు. వరుసగా యాక్షన్ తరహా స్జబెక్ట్‌లకే పరిమితం కాకుండా కామెడీ సినిమాలూ చేస్తుంటానని చెప్పారు.

